ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
శుక్రవారం 24-04-2026 పేజీలు : 16



7 పేజీలో...

జన్ పథ్ ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీతో ముగిసిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమావేశం..

## పీసీ ఘోష్ కమిషన్ కాదు..., పీసీసీ కమిషన్

- ప్రభుత్వానికి చెంపపెట్టుల హైకోర్టు తీర్పు
- ఆరు గ్యారంటీల అబద్ధాల పుట్ట
- అబద్ధాల పుట్టపై కాంగ్రెస్ పార్టీని కట్టారు
- జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు

7 పేజీలో...



## నాలుగో వార్డు అభివృద్ధే లక్ష్యం

15 పేజీలో...

## గ్రామీణ యువతలో దాగిఉన్న ప్రతిభను వెలికితీయాలి

- ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి

27 ఏళ్లుగా పేదవారికి అంకితభావంతో సేవలందిస్తున్నాం..

-ఎమ్మాస్ మినిస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రెవరెండ్ డాక్టర్ బీసీ పాల్

-కురుమిద్దలో శిక్షణ పొందిన యువతకు సర్టిఫికెట్ అ

7 పేజీలో...

భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో

# వేగం పెంచాలి

- కలెక్టర్ కుమార్ దీపక్



16 పేజీలో...

## తాళాలు వేసిన ఇళ్లే వీరి టార్గెట్

- బాచుపల్లిలో ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగల అరెస్ట్!

-30 గ్రాముల బంగారం, వెండి ఆభరణాలు, స్కూటీ స్వాధీనం

3 పేజీలో...





## ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

### - కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్, ఏప్రిల్ 23 :( విజన్ ఆంధ్ర ) ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఈ.ఆర్.ఓ లు, ఏ.ఈ.ఆర్.ఓ లతో గురువారం సెల్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఒక్కో నియోజకవర్గం వారీగా ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ పురోగతిని సమీక్షిస్తూ, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఓటర్ మ్యాపింగ్ లో వెనుకంజలో ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. మ్యాపింగ్ ప్రక్రియ గురించి ఓటర్లలో అవగాహన పెంపొందించేలా విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ముందుగానే ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసుకుంటే, ప్రత్యేక సమగ్ర సవరణ సులభంగా పూర్తవుతుందని, ఈ విషయాన్ని ఓటర్లకు అర్థమయ్యేలా తెలియజేయాలన్నారు. మ్యాపింగ్ ప్రక్రియపై ఎవరు నిర్లక్ష్యం వహించవద్దని వారం రోజుల్లో లక్ష్యాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సెల్ కాన్ఫరెన్స్ లో ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## హున్సా సొసైటీ ఆధ్వర్యంలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం...



బోధన్, ఏప్రిల్23 (విజన్ ఆంధ్ర) : బోధన్ డివిజన్ సాలూర మండలంలోని హున్సా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం మార్క్ ఫెడ్ సౌజన్యంతో హున్సా సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని గురువారం సంఘ పీఏసీ అధికారి అరుణ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్ ల చేతుల మీదుగా పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హున్సా సర్పంచ్ మర్కల్ శివకుమార్, ఖాజాపూర్ సర్పంచ్ నాగయ్య, సొసైటీ మాజీ అధ్యక్షులు రవి, ఇల్తేపు శంకర్, రావుబా గంగాధర్, మురిగే శంకర్, వినోద్ బాబా, అశోక్ గౌడ్, చిద్రపు అశోక్, సాలూర రవి, ఏఈవో సంధ్య, సీఈఓ హన్మంత్ రావు, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ను కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్...

బోధన్, ఏప్రిల్ 23(విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు తూము పద్మ శరత్ రెడ్డి లు మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం చైర్ పర్సన్ జన్మదినం పురస్కరించుకొని హైదరాబాద్ నగరంలోని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారును ఆయన నివాసంలో చైర్ పర్సన్ దంపతులు కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చైర్ పర్సన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# వేశాలమ్మ ఆలయ అభివృద్ధికి సహకరించండి...

## టీటీడీ ఈవోను కలిసిన ఆలయ చైర్మన్, సభ్యులు



తిరుపతి, ఏప్రిల్ 23 : తిరుపతి లోని వేశాలమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని, తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో రవిచంద్ర ను వేశాలమ్మ ఆలయ చైర్మన్ జగదీష్ రెడ్డి, పాలక మండలి సభ్యులు కలసి విన్నవించారు. గురువారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ ల నేతృత్వంలో ఆలయ పాలకమండలి చైర్మన్ జగదీశ్ రెడ్డి లు టిటిడి ఈవో రవిచంద్ర ను కలిసి ఆలయ ప్రాశస్త్యం, విశిష్టత తెలియజేశారు. ఆలయం శిథిలావస్థ దశకు చేరుకుందని, ఆలయాన్ని పునర్నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన నిధులను టీటీడీ ద్వారా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆలయ కుంభాభిషేకంతో పాటు గాలిగోపురం, ఆలయం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు చెప్పటాల్సి ఉందని చైర్మన్ జగదీష్ రెడ్డి టీటీడీ ఈవో కు వివరించారు. అందుకు ఈవో సానుకూలంగా స్పందించి వచ్చే టీటీడీ పాలకమండలి సమావేశంలో ఈ సబ్జెక్టును పెట్టి నిధులు మంజూరు చేసేలా చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. ఈవో ను కలిసిన వారిలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు, కృష్ణ యాదవ్, చిత్రపు హనుమంతు రావు, శ్రీనివాసులు ఉన్నారు.

స్థానిక ఆలయాల అభివృద్ధికి టీటీడీ నిధులు ఇవ్వాలి... డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం తిరుపతి నగర పరిసర ప్రాంతాలలో ఉన్న ఆలయాల అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు మంజూరు చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం టిటిడి ఈవో ముద్దాడ రవిచంద్ర ను కలసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ టీటీడీ నిధులతో ఆలయాల అభివృద్ధి చేస్తే దీప, ధూప నైవేద్యాలకు ఎటువంటి కొరత ఉండదని, భక్తులకు మెరుగైన సేవలు అందించవచ్చునని చెప్పారు. ఆలయాల కు పండుగలకు శుభదినాలకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఎంతో అనువుగా ఉంటుందని దీనివల్ల భక్తుల సంఖ్య రోజురోజుకు పెరిగే అవకాశం ఉ ందని చెప్పారు.

# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు 'లిటిల్ విల్లే' పునాది

## : ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

### - ఘనంగా స్కూల్ ప్రారంభోత్సవం.. విద్యావ్యాప్తిలో సరికొత్త అంకురార్పణం



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర):చిన్నారుల భవిష్యత్తును బంగారుమయంగా తీర్చిదిద్దడంలో పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తాయని, ఆ దిశగా 'లిటిల్ విల్లే' స్కూల్ ముందడుగు వేయడం అభినందనీయమని బిఆర్ఎస్ ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని కొంపల్లి సర్కిల్లో నూతనంగా ఏర్పాటు చేసిన "లిటిల్ విల్లే" పాఠశాలను గురువారం ఆయన రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు.

నైపుణ్యాలతో కూడిన విద్యే నేటి అవసరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా పిల్లల్లో సృజనాత్మకతను వెలికితీసే విద్యా విధానం అవసరమని పేర్కొన్నారు. కీలక పాత్ర: పిల్లల అభివృద్ధిలో కేవలం ఉపాధ్యాయులే కాకుండా, తల్లిదండ్రులు కూడా సమాన భాగస్వామ్యం వహించాలని సూచించారు. భరోసా: నాణ్యమైన ప్రమాణాలతో ఏర్పాటు చేసిన ఈ పాఠశాల, ఈ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలను అందిస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో పాఠశాల ప్రిన్సిపల్ అశ్విని, పాక్స్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, ప్రముఖ నాయకులు పూజారి లక్ష్మణ్ గౌడ్, ప్రదీప్ రెడ్డి, కుంటి మల్లేష్, పాఠశాల యాజమాన్య ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన విద్యా సంస్థ రాకతో కొంపల్లి పరిసర ప్రాంతాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి

# మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చిత్రపటానికి పాలాభిషేకం



మల్హర్, ఏప్రిల్ 23 విజన్ ఆంధ్ర : మల్హర్ రావు మండలం కిషన్ రావు పల్లి గ్రామం నుండి భూపాలపల్లి 1 ఇంక్లైన్ బొగ్గు బావి వరకు రవాణా రోడ్డు మార్గం ఏర్పడటం వెనుక మాజీ శాసనసభ్యులు పుట్ట మధు కృషి ఎంతో ఉందని మల్హర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని పెద్దతూండ్ల లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చిత్రపటానికి నాయకులతో కలిసి ఆయన పాలాభిషేకం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను తామే చేశామని కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. గత ప్రభుత్వ అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లకపోవడం వల్లే తాము ఓటమి చెందామని, ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొనె శ్రీనివాసరావు, యూత్ అధ్యక్షులు జాగిరి హరీష్, ఉప సర్పంచ్ అవిర్నేని పురుషోత్తం రావు, నాయకులు ఢిల్లీ రాజు, అజ్మీరా సమ్మయ్య నాయక్ , అజ్మీరా బాలాజీ నాయక్, రవీందర్, నారా రమేష్, వాల యాదగిరి రావు, ఇనుముల సతీష్, దేవేందర్, బండ రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ నాగేశ్వర్ రావు, బండారి సమ్మయ్య, మందపల్లి శ్రీధర్, జక్కుల లక్ష్మయ్య, మధుసూదన్ రావు, మాచర్ల సురేష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మర్పల్లిలో ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

మర్పల్లి, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలో శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను సగర సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో నీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రామేశ్వర్, హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు రమేష్ సాగర్, రవీందర్ సాగర్ మాట్లాడుతూ.. పట్టుదలకు, క్రమశిక్షణకు భగీరథ మహర్షి నిదర్శనమని, ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సగర సామాజిక వర్గ అభ్యున్నతికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని కోరారు. ఈ వేడుకల్లో సంఘం నాయకులు , రమేష్, జ్ఞానేశ్వర్, మహేష్, తులసిదాస్, మల్లేశం, తిరుపతి, నాగరాజ్, హరికృష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిపూడి వెంకట రావమ్మ జ్ఞాపకార్థం యువతకు క్రీడా పోటీలు



కారేపల్లి,ఏప్రిల్ 23(విజన్ ఆంధ్ర) మండల స్థాయి (సింగరేణి – కామేపల్లి) క్రికెట్ పోటీలు మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో శుక్రవారం ప్రారంభమవుతాయని టోర్నమెంట్ నిర్వాహకులు ఎన్నారై గుడిపూడి తిరుమలరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన నాయనమ్మ గుడిపూడి వెంకట రావమ్మ జ్ఞాపకార్థం గేట్ కారేపల్లిలో మండల స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.25 వేలు,ద్వితీయ బహుమతి రూ.15 వేలు,తృతీయ బహుమతి రూ.10 వేలు గాను నిర్ణయించామని, ఎంట్రీ ఫీజు రూ.600లను టీం యాజమాన్యం విజయ్( 9705291266),కమలాకర్( 800850 2443),సాయి(789399 0284),రమేష్ (7989797987)లను సంప్రదించాలని తెలిపారు.యువత అధిక సంఖ్యలో పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేయాలని కోరారు.

## ఆర్టీసీ డిపో ఎదుట కార్మికుల ధర్నా...

బోధన్, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర) : తమ డిమాండ్లు పరిష్కరించాలని ఆర్టీసీ కార్మికులు చేపడుతున్న సమ్మె గురువారానికి రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బోధన్ ఆర్టీసీ జేఏసీ పిలుపు మేరకు రెండో రోజు గురువారం పట్టణంలోని డిపో ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. ఎలాంటి అవంచనీయ ఘటనలు జరగకుండా ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిపో దగ్గర పెద్ద ఎత్తున పోలీస్ సిబ్బంది ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ చైర్మన్ దశరథ్, వైస్ చైర్మన్లు సంజీవ్ రెడ్డి, అనీఫ్, ఏ ఆర్ కె రెడ్డి, సుధాకర్ రెడ్డి, విట్టల్ రెడ్డి, సురేష్, బాబురావు, కొండల్ రావు, మోహన్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు



# వడ దెబ్బ తగిలి మృతి చెందిన రైతు ఓదయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

### బిఎస్పి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్,



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 23 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో గత నాలుగు రోజుల క్రితం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కు వరి ధాన్యం తెచ్చిన ఆరేపల్లెకు చెందిన నమిలికొండ,విలాసాగరం ఓదయ్య వడదెబ్బ తగిలి బుధవారం రోజున హాస్పిటల్ లో చనిపోవడం జరిగిందని బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన వడ్లు ఇంకా మార్కెట్ ఆవరణలోనే ఉన్నాయని,నిబంధనల ప్రకారం వడ్ల తేమ శాతం రావడానికి మూడు రోజులు ఎండలో ధాన్యం ఎండబోస్తూ తీవ్ర అస్వస్థకు గురి కావడం జరిగిందన్నారు.అతని భార్య కూడా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నదన్నారు.మార్కెట్ ఆవరణలో చనిపోతే రైతుకు నిబంధన ప్రకారం ఐదు లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వవలసి ఉంటుందని,ఇట్టి విషయంలో మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్ మరియు మార్కెట్ చైర్మన్ పాలకవర్గం యుద్ధ ప్రాతిపదికన ఆ రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని బీఎస్పీ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. హుస్నాబాద్ లో వ్యవసాయ మార్కెట్ లో కాకుండా మిగతా రెండు సెంటర్లలో ఒక్క వడ్ల గింజ కూడా కొనలేదని ఆరోపించారు. ఒకవైపు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వడ్లలో తేమ శాతం 17% వస్తే వడ్లను 42 కిలోలతో కొనుగోలు చేస్తే మార్కెట్లో చాలావరకు ఇబ్బందులు తొలుగుతాయన్నారు. ఈ విషయాలను స్థానిక మంత్రి స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఇంటర్ ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

### ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవెళ్ల,ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర): మరింత కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ప్రతిభ చాటిన సందర్భంగా గురువారం ఆయన వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు మోడల్స్ అందించి అభినందనలు తెలిపారు. విద్యే భవిష్యత్తుకు బాట చూపుతుందని, లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయుల కృషి కూడా ఈ విజయానికి కారణమని ప్రశంసించారు. తల్లిదండ్రుల సహకారం విద్యార్థుల ఎదుగుదలకు కీలకమని పేర్కొన్నారు. ఇలాంటి ఫలితాలు సాధించడం ద్వారా పాఠశాల ప్రతిష్ట మరింత పెరిగిందన్నారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్ లు మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, మంగలి కళ్యాణియాదగిరి, ముడవత్ కృష్ణ నాయక్, శ్రీనివాస్, ముడిమ్యాల్ మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, సర్దార్ నగర్ ఏఎంసీ చైర్మన్ సురేందర్ రెడ్డి, నాయకులు గిరిధర్ రెడ్డి, ఖదీర్ హుస్సేన్, ఎంఈఓ పురందాస్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చిన్నప్పరెడ్డి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా లకావత్ సవేందర్ జన్మదిన వేడుకలు

### ఉప సర్పంచ్ సవేందర్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి- సర్పంచ్ కొండ రాజమ్మ

మల్హార్, ఏప్రిల్ 23 విజన్ ఆంధ్ర : మల్హార్ మండల ఉపసర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు కొయ్యూరు గ్రామ ఉప సర్పంచ్ లకావత్ సవేందర్ జన్మదిన వేడుకలు గురువారం కొయ్యూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. గ్రామ సర్పంచ్ కొండ రాజమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, కార్యదర్శి మరియు గ్రామ సిబ్బంది కలిసి సవేందర్ తో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొండ రాజమ్మ మాట్లాడుతూ.. లకావత్ సవేందర్ ప్రజాసేవలో ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తాళాలు వేసిన ఇళ్లే వీరి టార్గెట్

**- బాచుపల్లిలో ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగల అరెస్ట్!**

**-30 గ్రాముల బంగారం, వెండి ఆభరణాలు, స్కూటీ స్వాధీనం**

బాచుపల్లి, ఏప్రిల్ 23: (విజన్ ఆంధ్ర); రాత్రి వేళల్లో తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు కేటుగాళ్లను బాచుపల్లి క్రైమ్ టీమ్ చాకచక్యంగా పట్టుకుంది. నిందితుల నుంచి 30 గ్రాముల బంగారం, వెండి పట్టీలు, ఒక డియో స్కూటీని పోలీసులు జప్తు చేశారు.

నేరగాళ్ల వివరాలు:

పోలీసుల కథనం ప్రకారం.. అరెస్ట్ అయిన వారిలో కూకట్‌పల్లి ప్రకాష్ నగర్‌కు చెందిన నెమలి డేవిడ్ రాజ్ ఏ వరుణ్ (19), సప్తగిరి కాలనీకి చెందిన ఆరె సాయి ఏ ఆదిత్య (21) ఉన్నారు. డేవిడ్ రాజ్ వృత్తిరీత్యా గోలి సోడా వ్యాపారం చేస్తుండగా, వీరిద్దరూ కలిసి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నేర బాట పట్టారు.

కేసుల వివరాలు:

నిందితులు గత కొంతకాలంగా బాచుపల్లి, నార్సింగి పోలీస్ స్టేషన్ల పరిధిలో వరుస చోరీలకు పాల్పడుతున్నారు. వీరిపై నమోదైన తాజా కేసులు: బాచుపల్లి పిఎస్: క్రైమ్ నంబర్ 298/2026 (ఖ/ం 331(4), 305(ఖ) దీచీూ)

నార్సింగి పిఎస్: క్రైమ్ నంబర్ 140/2026 (ఖ/ం 331(4), 305(ఖ) దీచీూ) వీరు పాత నేరస్తులని, గతంలో కూడా రాత్రిపూట ఇళ్ల తాళాలు పగలగొట్టి దొంగతనాలు చేసిన మూడు కేసులు వీరిపై ఉన్నట్లు దర్యాప్తులో తేలింది.

పోలీసు బృందానికి అభినందనలు:

ఈ క్లిష్టమైన కేసును అతి తక్కువ కాలంలో ఛేదించి, నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన బాచుపల్లి పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించిన:? హెడ్ కానిస్టేబుల్: ఆనందరెడ్డి,?కానిస్టేబుళ్లు (గ్రాజ): రాజు, శ్రీనివాస్, నిరంజన్, సతీష్, కనకయ్య ను అభినందించండి.

పోలీసుల హెచ్చరిక:

నిందితులను అదుపులోకి తీసుకున్న క్రైమ్ టీమ్, వారిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించింది. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇళ్లకు తాళాలు వేసి ఊళ్లకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

సమర్థవంతంగా పనిచేసి నిందితులను పట్టుకున్న బాచుపల్లి క్రైమ్ టీమ్‌ను ఉన్నతాధికారులు అభినందించారు.

# చౌటకూర్ ఎల్లమ్మ ఆలయ నాలుగో వార్షికోత్సవం

చౌటకూర్ ఏప్రిల్ 23( విజన్ ఆంధ్ర) :-చౌటకూర్ మండల కేంద్రంలో వెలసిన రేణుక ఎల్లమ్మ మాత ఆలయం 4వ వార్షికోత్సవాలు ఈ నెల 25వ తేది నుండి జరుగనున్నాయి. 25, 26వ తేదీలలో రోజుల పాటు పలు ధార్మిక కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నట్లు గౌడ సంఘం ప్రతినిధులు తెలిపారు. వార్షికోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకోనుండగా, పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. గోపూజ, గణపతి పూజ కార్యక్రమాలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి.అఖండ దీపారాధన, లక్ష గణపతి హోమం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి మహామంగళహారతి ఇవ్వనున్నారు. సాయంత్రం భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు, దీపారాధనలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలన్నీ భక్తుల పాల్గొనికతో ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఏప్రిల్ 26న ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నారు. అనంతరం శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కల్యాణ మహోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.సాయంత్రం సంప్రదాయ బోనాల కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అనంతరం గ్రామ దేవతల ఊరేగింపును ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భక్తుల రాకపోకలకు తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు, ఆలయ పరిసర ప్రాంతాలను విద్యుత్ దీపాలతో అలంకరించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు శాంతి భద్రతల మధ్య ఉత్సవాలు జరుపుకునేందుకు స్థానిక యువకులు, గ్రామ పెద్దలు సహకరిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు.



# వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఎన్నిక

**- అధ్యక్ష కార్యదర్శులుగా బచ్చలకూర జానయ్య, రామదాసు**



మునగాల ఏప్రిల్23 (విజన్ ఆంధ్ర) మునగాల మండలం వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మండల కేంద్రంలో వ్యవసాయ కార్యదర్శి సంఘం మూడో మహాసభ మండల కార్యదర్శి ఆరే రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఒసేయ్ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా బచ్చలకూర రామదాసు, జానయ్యలను ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రాబోవు రోజులలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన విస్తృతంగా పోరాటాలు చేస్తామని వారికి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు, కిన్నెర వెంకన్న, కొక్కిరేణి మాజీ సర్పంచ్ వెంకన్న కొలిశెట్టి యాదగిరి, తుమ్మ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫామ్ ఆయిల్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు



**- అధిక లాభాలు వచ్చే పంట ఫామ్ ఆయిల్: హార్టికల్చర్ అధికారిని కీర్తి**

షాబాద్, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర) షాబాద్ మండల పరిధిలోని అంతారం గ్రామంలో గురువారం ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులకు ఆయిల్ పామ్ తోటల స్థాపన, నిర్వహణ,ఎరువుల వినియోగం,అధిక దిగుబడులు సాధించే విధానాలపై వివరంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల హార్టికల్చర్ అధికారి కీర్తి హాజరై,ఆయిల్ పామ్ సాగు ప్రాధాన్యత, ప్రభుత్వ పథకాలు,రైతులకు అందుబాటులో ఉన్న సబ్సిడీల గురించి వివరించారు.ఫీల్డ్ ఆఫీసర్ అభిలాష్ కుమార్ మాట్లాడుతూ...రైతులు ఆయిల్ పామ్ సాగుపై ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని, మరింత సమాచారం అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంతారం గ్రామ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బుచ్చయ్య, ఉప సర్పంచ్ మహేందర్, గ్రామ నాయకులు పద్మారావు, ముజుబ్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందిని-వినోద్ కుమార్ వివాహం: హాజరైన స్నేహితులు

మర్పల్లి ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర):సంగారెడ్డి జిల్లా ముగ్దంపల్లి గ్రామానికి చెందిన రామ్ సతీష్ సోదరుడు నాగరాజు కుమార్తె నందిని వివాహం వినోద్ కుమార్ తో ఘనంగా జరిగింది. సంగారెడ్డి జిల్లా బొడ్మెట్ పల్లి లోని శ్రీ రామ్ కళ్యాణ మండపంలో జరిగిన ఈ వేడుకకు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.శాస్త్రోక్తంగా జరిగిన ఈ వివాహ వేడుకలో నూతన వధూవరులు నందిని-వినోద్ కుమార్లను పలువురు ప్రముఖులు మరియు స్నేహితులు ఆశీర్వదించారు.రామ్ సతీష్ స్నేహితులు సూర్యాపేట సురేష్, షాపురం వెంకటేశం, రఘుపతి రెడ్డి, సుధాకర్, మహేష్ యాదవ్, మరియు శ్రీను ఈ వివాహానికి హాజరై, వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నూతన దంపతులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.

# సిద్ధిపేట పోలీస్ 'ఉద్యోగ మిత్ర'

## - ఏప్రిల్ 25న మెగా జాబ్ మేళా

**- గజ్వేల్ డివిజన్ ఏసిపి నర్సింలు**

గజ్వేల్, 23 ఏప్రిల్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా "సిద్దిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర" పేరిట భారీ మెగా జాబ్ మేళాను వేదిక సిద్దిపేట పోలీస్ కన్వెన్షన్ సెంటర్ (ఇందుర్ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో), సిద్దిపేట, ఉదయం 09:00 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు గజ్వేల్ డివిజన్ ఏసిపి నర్సింలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలు అర్హతలు 10వ తరగతి, ఐటీఐ, ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లొమా, బీటెక్ మరియు ఇతర వృత్తి విద్యా కోర్సులు పూర్తి చేసిన వారు అర్హులు. ఈ మెగా జాబ్ మేళాలో అనేక ( ఐటి , ఫార్మసీ , ఇండస్ట్రీ, వివిధ )కంపెనీలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేస్తాయి. ఆసక్తి గల అభ్యర్థులు, రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు తమ వెంట విద్యార్హత ధృవపత్రాల జిరాక్స్ కాపీలు, పాస్పోర్ట్ ఫోటోలు మరియు కనీసం 5 రెజ్యూమ్ కాపీలతో హాజరు కావాలి. జిల్లాలోని యువతీ యువకులు ఈ అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఏసిపి నర్సింలు కోరారు.

# వేసవి సెలవులు ప్రారంభం... విద్యార్థుల్లో ఆనందం

జహీరాబాద్ ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర వ్యాప్తంగా గురువారం నుండి పాఠశాలలకు వేసవి సెలవులు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు దీర్ఘకాలిక సెలవులను స్వాగతిస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఝరాసంగం మండలంలోని కృష్ణాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సెలవులు ప్రారంభమవడంతో ఉత్సాహంగా కనిపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామాలకు వెళ్లడం, పర్యటనలు చేయడం, వివిధ వినోద కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. కొంతమంది విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా డ్రాయింగ్, కంప్యూటర్, డ్యాన్స్ వంటి శిక్షణ తరగతులకు హాజరుకానున్నారు. విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ, వేసవి తీవ్రత దృష్ట్యా విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అధిక వేడిలో బయటకు వెళ్లకుండా ఉండటం, తగినంత



నీరు త్రాగడం, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం అవసరమని తెలిపారు. అలాగే సెలవుల అనంతరం పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్న తేదీలపై త్వరలో అధికారిక ప్రకటన విడుదల చేయనున్నట్లు వెల్లడించారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల జీవితాల్లో కొత్త వెలుగు: ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల,ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర): గుడిసెల్లో ఉన్న పేదలకు గౌరవప్రదమైన ఇళ్లు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య పేర్కొన్నారు. గురువారం చేవెళ్ల మండలం ఖానాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లతో పేదల జీవితాల్లో కొత్త వెలుగు నిండుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు కాదని, కుటుంబానికి భద్రత, గౌరవం, భవిష్యత్తుకు పునాది అని స్పష్టం చేశారు. పేదలు గుడిసెల జీవితం నుంచి బయటపడి సొంత ఇల్లు కలను సాకారం చేసుకోవడం ప్రభుత్వ సంకల్పమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్లు అందజేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో బందారి ఆగిరెడ్డి, దేవర వెంకటరెడ్డి, పెంటయ్య గౌడ్, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జంగం కేశవులు--హలీమ బేగం జయంతి సందర్భంగా అన్నదానం




బెల్లంపల్లి, ఏప్రిల్ 23 విజన్ ఆంధ్ర : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో జంగం కేశవులు--హలీమ బేగం జయంతి సందర్భంగా అమ్మ ఒడి ఎన్జీఓ అన్నదాత ప్రాజెక్ట్, టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగం కుటుంబ సభ్యుల సహకారంతో సుమారు 200 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు సల్లం కవిత, అరకాల సంగీత, కల్పన గౌస్, జంగం నర్సింహ్మారావు-లావణ్య, మహేబూబ్ ఖాన్, గోరేబాయి, రవి గౌడ్, శ్రావణ్ రాజ్‌తో పాటు అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, మాటూరి వరప్రసాద్, చెందుపట్ల లింగమూర్తి, ఎం.డి. యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంట మార్పిడి పద్ధతులపై దృష్టి సారించాలి

**- గోరిగడ్డ తండాలో అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి**



కుల్కచర్ల, ఏప్రిల్ 23(విజన్ ఆంధ్ర): రైతులు పంట మార్పిడి పద్ధతులపై దృష్టి సారించాలని జాతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు వెంకటేశం, శివరామన్ తెలిపారు. కుల్కచర్ల మండల పరిధిలోని గోరిగడ్డ తండాలో రైతులకు ఎరువుల సమతుల్యత, వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ....రైతులు నాణ్యమైన ఎరువుల వాడకంపై దృష్టి సారించాలన్నారు న్నారు. అధిక మోతాదులో కృత్రిమ ఎరువుల వాడకం తగ్గించి సహజమైన ఎరువులను ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో కుల్కచర్ల మండల వ్యవసాయ అధికారి వీరాస్వామి, సర్పంచి అంభిక, ఉప సర్పంచి శోభ, ఏఈవో నిఖిత, తదితరులు పాల్గొన్నారు.

### ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం, శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని అధికారికంగా .

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు.**

**- తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పొద్దుటూరు. గౌరీ శంకర్**



తొర్రూర్ ఏప్రిల్ 23 విజన్ ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతినిరాష్ట్ర పండుగగా" ప్రకటించినరాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పొద్దుటూరు గౌరీ శంకర్.ప్రతి సంవత్సరం "వైశాఖ శుక్ల పక్ష దశమి" నాడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వమే ఈ వేడుకలను నిర్వహిస్తుంది.ఈ ఏడాది ఏప్రిల్ 26న రాష్ట్ర పండుగగా జయంతి ఉత్సవాలుఘనంగా జరగనున్నాయి. అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.శ్రీ వాసవీ మాత జయంతిని అధికారికంగా ప్రకటించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి మరియు గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి మరియు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ అమరవాది లక్ష్మీనారాయణకి ఆర్యవైశ్యుల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు.

# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- సమ్మెకు సిఐటియు బాచుపల్లి మండల కమిటీ సంపూర్ణ మద్దతు**

**- ప్రభుత్వ మొండివైఖరి వీడాలి: మండల కన్వీనర్ రాథోడ్ సంతోష్ డిమాండ్**



బాచుపల్లి, ఏప్రిల్ 23: (విజన్ ఆంధ్ర) ; రాష్ట్రంలోని ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, కార్మిక సంఘాల జేఏసీ (జీూజ) చేపట్టిన సమ్మెకు సిఐటీయు (జుుఖ) బాచుపల్లి మండల కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు గురువారం మండల కన్వీనర్ రాథోడ్ సంతోష్ ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**ప్రభుత్వ వైఖరిపై విమర్శల జడివాన**

"ప్రజా పాలన" అని చెప్పుకుంటున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, గత పాలకుల మాదిరిగానే కార్మిక ఉద్యమాలను అణచివేయాలని చూడటం దురదృష్టకరమని సంతోష్ విమర్శించారు. "సమ్మె విరమిస్తేనే చర్చలు జరుపుతాం" అని రవాణా శాఖ మంత్రి అనడం నియంతృత్వ ధోరణికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న వేతన ఒప్పందాలు, ఇతర సమస్యల పరిష్కారం కోసం కార్మికులకు పోరాటం తప్ప మరో మార్గం లేదని ఆయన స్పష్టం చేశారు.

**ప్రధాన డిమాండ్లు ఇవే:**

విలీనం: ఆర్టీసీ కార్మికులను పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేయాలి.

ఆంక్షల తొలగింపు: ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలపై విధించిన అప్రజాస్వామిక ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలి.

విద్యుత్ బస్సుల నిర్వహణ: ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా, విద్యుత్ బస్సుల కొనుగోలు, నిర్వహణ బాధ్యతలను ఆర్టీసీ సంస్థే నేరుగా చేపట్టాలి. భద్రత: విద్యుత్ బస్సుల పేరుతో ఆర్టీసీ ఉనికిని దెబ్బతీస్తూ, ఉద్యోగ భద్రతను ప్రశ్నార్థకం చేయవద్దు.

బకాయిల చెల్లింపు: దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న వేతన ఒప్పందాలను తక్షణమే అమలు చేయాలి.

**ఐక్య పోరాటాలకు పిలుపు**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి కార్మికులను మోసం చేయడం ప్రభుత్వానికి తగదని సంతోష్ హితవు పలికారు. ప్రభుత్వం ఇప్పటికైనా పట్టుదలకు పోకుండా జేఏసీ నాయకులతో మరో దఫా చర్చలు జరిపి, సమ్మెను నివారించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీని పరిరక్షించుకోవడం కోసం కార్మిక సంఘాలన్నీ రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఆర్టీసి కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరపాలి

## -తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్

కాటారం, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర) : ఆర్టీసి కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరపాలని, ఆర్టీసి కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా పీక కిరణ్ మాట్లాడుతూ ఆర్టీసి కార్మికుల సమ్మెకు తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా పక్షాన పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని తెలిపారు. ఆర్టీసి కార్మికుల సమ్మె ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యాసంస్థలకు సెలవులు ఇచ్చే సమయం కావడం, తీవ్రమైన ఎండల వల్ల ఇంటి బాట పట్టిన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్టీసి కార్మికులతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## రూ.14 లక్షలతో 9వ వార్డులో సైడ్ డ్రైన్ పనులు ప్రారంభించిన చైర్ పర్సన్ దావ స్వాతి

బెల్లంపల్లి, ఏప్రిల్ 23 :బెల్లంపల్లి పట్టణంలోని 9వ వార్డులో రూ.14 లక్షల డి ఎం ఎఫ్ టి నిధులతో 350 మీటర్ల మేర సైడ్ డ్రైన్ నిర్మాణానికి మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి ముఖ్య అతిథిగా హాజరై పనులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుపడడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కలుగుతుందని తెలిపారు. వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు తగ్గి, ప్రజలకు ఉపశమనం కలగనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ కాంపెల్లి రాజం, కౌన్సిలర్ బేతి శ్రావణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంకటి శ్రీనివాస్, శంకర్ సింగ్, పీక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## డేటా సేకరణ పారదర్శకంగా నిర్వహించాలి...

**సబ్ కలెక్టర్ వికాస్ మహతో..**

బోధన్, ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) : ఈ నెల 26నుండి చేపట్టబోయే ఇండ్ల, జనగణన డేటా ను పారదర్శకంగా నిర్వహించాలని బోధన్ సబ్-కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. గురువారం పట్టణంలోని లయన్స్ ఆడిటోరియంలో బోధన్ తహసీల్దార్ విఠల్ ఇతర అధికారులతో కలిసి, ఏప్రిల్ 26 నుండి మే 10, 2026 వరకు నిర్వహించబడే స్వీయ లెక్కల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వీయ లెక్కల ప్రాముఖ్యత అనుసరించాల్సిన విధానాన్ని వివరించారు. ముందుగానే నింపబడిన డేటా వల్ల ఫీల్డ్ లెక్కల సమయం తగ్గుతుందని తెలిపారు. ఎన్యుమరేటర్లు కొత్తగా నమోదు చేయడం కంటే డేటాను పరిశీలించడం, సవరించడం చేయాలన్నారు. ప్రజలు తమ డేటాను తాము అందించడం వల్ల పొరపాట్లు తగ్గుతాయని పేర్కొన్నారు. 24/7 పోర్టల్ సౌకర్యం ఉండటం వల్ల బిజీగా ఉండే, వలస కుటుంబాలకు ఉపయోగపడుతుందన్నారు. సెన్సస్ 2027 ఆధునీకీకరణ లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుందని పేర్కొన్నారు.





# ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

## - జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్

మునగాల ఏప్రిల్23 (విజన్ ఆంధ్ర) : రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్వయంగా ధాన్యం నాణ్యతను పరిశీలించి, తేమ శాతాన్ని తనిఖీ చేశారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. రైతులతో ముచ్చటించారు.కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

# జాతికుంట చెరువు సర్వే ప్రారంభం

## ఆక్రమణల తొలగింపునకు చర్యలు

బెల్లంపల్లి, ఏప్రిల్ 23 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే రడగంబాల బస్తీలోని  జాతికుంట చెరువు సుందరీకరణ పనులలో భాగంగా చెరువు విస్తీర్ణ సర్వేను చేపట్టారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు ఈ సర్వే  చైర్‌పర్సన్ దావ స్వాతి-- రమేష్ బాబు సర్వే పనులను పర్యవేక్షించారు. చెరువు హద్దులను ఖరారు చేసి, పూర్తి స్థాయిలో సర్వే నిర్వహిస్తామని తెలిపారు. గతంలో చెరువు భూమిపై ఆక్రమణలు జరిగాయని స్థానికులు తెలియజేసిన నేపథ్యంలో, హద్దుల్లో ఉన్న అక్రమ నిర్మాణాలను గుర్తించి నిబంధనల ప్రకారం తొలగిస్తామని ఆమె స్పష్టం చేశారు. చెరువును పునరుద్ధరించి, సుందరీకరణ పనులు చేపట్టి ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ఢీకొని యువకునికి తీవ్ర గాయాలు...



బోధన్, ఏప్రిల్ 23(విజన్ ఆంధ్ర) : బోధన్ మండలంలోని నాగన్ పల్లి క్రాస్ రోడ్ వద్ద ట్రాక్టర్ ఢీకొనడంతో యువకునికి తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బోధన్ మండలం కొప్పర్తి క్యాంపు కు చెందిన పొట్లూరి కృష్ణ ప్రసాద్ తన ట్రాక్టర్ పని ముగించుకొని ప్రక్కన నిద్రిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తి ట్రాక్టర్ నడిపుతూ కృష్ణ ప్రసాద్ పై ఎక్కించడంతో ఆయన కుడికాలు విరిగింది. స్థానికులు గమనించి బోధన్ 108 సిబ్బందికి సమాచారం అందించగా సకాలంలో అక్కడికి చేరుకున్న బోధన్ 108 సిబ్బంది ఈఎంటి లక్ష్మణ్, పైలెట్ కేశవకుమార్ లు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం భాధితున్ని బోధన్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల పనితీరును మరింత ఆధునికి రించే దిశగా కీలక అడుగు

బూర్గంపాడు మండల ప్రతినిధి ఏప్రిల్ 23(విజన్ ఆంధ్ర )
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల పనితీరును మరింత ఆధునికి రించే దిశగా కీలక అడుగు వేసిందివే.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో సారపాక వాసవి ఫంక్షన్ హాల్ నందు అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో సారపాక గ్రామపంచాయతీ లోని వాసవి ఫంక్షన్ హాల్లో అంగనవాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ కార్యక్రమంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాయం వెంకటేశ్వర్లు హాజరై మండలంలోని అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ఫోన్లు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డిజిటల్ సాంకేతిక ద్వారా అంగన్వాడి సేవలు మరింత సమవర్ధన్ గా అందించవచ్చని ప్రభుత్వ పథకాలు అమలులో స్మార్ట్ ఫోన్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమాల్ రెడ్డి సారపాక సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ కశ్రీ ఉపసర్పంచ్ కన్నదా రమేష్ గురుపాటి సర్పంచ్ నాగరాజు సిడిపిఓ రేవతి తదితరులు పాల్గొన్నారు

# కొత్తపేట పాఠశాలలో విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

జన్నారం, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర) : కొత్తపేట పాఠ శాలలో విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వ హించారు. జన్నారం మండలంలోని కొత్తపేట గ్రా మంలో వున్న ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు గురువారంరోజున వీడ్కోలు సమావే శాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్కు మాట్లాడు తూ ప్రాథమిక విద్యే జీవితానికి బలమైన పునాద ని విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని దిశానిర్దేశం చేశారు.? ఈ వేడుకలో విద్యార్థులు కృతజ్ఞతగా పాఠశాలకు అంబేద్కర్ ఫోటో, పెన్ హోల్డర్ తోపాటు పరీక్ష ప్యాడ్లను బహు మతిగా అందజేశారు. చదువు సంస్కారాన్ని నేర్పి స్తే కృతజ్ఞత మనిషిని గొప్పగా



తీర్చిదిద్దుతుందని అని చాటిచెప్పిన చిన్నారుల ఆలోచనను ఉపాధ్యాయురాలు సౌందర్య పాఠశాల సిబ్బంది అభినందించారు.

# అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## - 36వ వార్డు కౌన్సిలర్ అప్పం శ్రావణ్ కుమార్

జహీరాబాద్ ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర) : బాలింతలు, చిన్నారులు అంగన్‌వాడీ సేవలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జహీరాబాద్ మున్సిపాలిటీ 36వ వార్డు కౌన్సిలర్ అప్పం శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం శాంతినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'నో స్క్రీన్ అవర్', 'ఫ్యామిలీ ప్లే టైం' ప్రాముఖ్యతపై సీడీపీఓ సుశీల తల్లులు, పిల్లలకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన కౌన్సిలర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ చిన్నారులు ప్రదర్శించిన ఆటపాటలు ఆకట్టుకున్నాయని తెలిపారు. పిల్లలను సెల్ ఫోన్, టీవీ వంటి ఎలక్ట్రానిక్ పరికరాల నుంచి దూరంగా ఉంచాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషకాహారం అందించడమే కాకుండా ఆటపాటల ద్వారా వారి సమగ్ర అభివృద్ధికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న ఈ సేవలను తల్లిదండ్రులు పూర్తిగా



వినియోగించుకోవాలని కోరారు. అనంతరం సూపర్‌వైజర్ బి. సునీత మాట్లాడుతూ.. "పోషణ దేశానికి వెలుగు" అని పేర్కొన్నారు. 'సరైన పోషణ -- ఆరోగ్య తెలంగాణ' లక్ష్యాన్ని సాధించడంలో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్, ఐడీఎస్‌ఎంటీ కాలనీ, సంతోషినగర్, వడ్డెరగూడ అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# వాసవి మాత జయంతి రాష్ట్ర పండుగగా నిర్వహణకు కృతజ్ఞతలు తెలిపిన వాసవి క్లబ్ సభ్యులు

బెల్లంపల్లి, ఏప్రిల్ 23 విజన్‌ఆంధ్ర :ఆర్యవైశ్యుల కులదైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడం పట్ల బెల్లంపల్లి పట్టణ వాసవి క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. వైశాఖ శుద్ధ దశమి సందర్భంగా ఈనెల 26వ తేదీన జరగనున్న వాసవి మాత జయంతిని ప్రతి సంవత్సరం రాష్ట్ర అధికారిక కార్యక్రమంగా నిర్వహించాలనే ఆదేశాలు ఇవ్వడం పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, వాసవి మాత జయంతిని రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా ప్రకటింపజేయడంలో కీలకపాత్ర పోషించిన వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత కి కూడా అభినందనలు తెలియజేశారు. ఇటీవల ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన వాసవి మాత గళాన్ని గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు చేయడం గర్వకారణమని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణ వాసవి క్లబ్ పక్షాన జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవాధ్యక్షులు రేణికుంట్ల శ్రీనివాస్ ముఖ్యమంత్రి కి వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# పీసీ ఘోష్ కమిషన్ కాదు..., పీసీసీ కమిషన్

- ప్రభుత్వానికి చెంపపెట్టుల హైకోర్టు తీర్పు
- ఆరు గ్యారంటీల అబద్ధాల పుట్ట
- అబద్ధాల పుట్టపై కాంగ్రెస్ పార్టీని కట్టారు
- జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర): జహీరాబాద్ పట్టణ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే విలేకరుల సమావేశం నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసులో తాజా హైకోర్టు విచారణ నేపథ్యంలో ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, హైకోర్టు తీర్పుతో తమపై చేసిన ఆరోపణలు "అసత్య ప్రచారం" అని తేలిపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రచారం పూర్తిగా కూలిపోయిందని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విఫలం కాలేదని, "అబద్ధ కథనాలే కూలిపోయాయి" అని అన్నారు. ఈ తీర్పు ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రాజెక్టును దూషించిందని ఆరోపించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను "రాజకీయ ప్రేరిత పత్రం"గా అభివర్ణించారు. హైకోర్టు కమిషన్ నివేదికలో సహజ న్యాయం పాటించలేదని పేర్కొనడం తమకు అనుకూలంగా మారిందని తెలిపారు. ఈ తీర్పు తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా రైతుల విజయం అని అన్నారు. రాజకీయాలు పక్కనపెట్టి మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులను తక్షణం పూర్తి చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును తిరిగి పూర్తి స్థాయిలో పనిచేయించే చర్యలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించిందని ఆరోపిస్తూ, ఆరు గ్యారెంటులు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని, రైతు భరోసా పథకంలో ఎకరాకు రూ. 15,000 ఇస్తామని చెప్పి కేవలం రూ. 6,000 మాత్రమే ఇవ్వడం రైతులను మోసం చేయడమేనని విమర్శించారు. మూసి నది సుందరీకరణ పేరుతో పేద ప్రజల ఇళ్ళను కూలుస్తూ హైడ్రాతో ప్రజల జీవితాలను ఆగమాగం చేస్తున్న ప్రభుత్వం, బిఆర్ఎస్ ను ఎంత తగ్గాలని చూస్తే ఎంత పైకి లేస్తుంది అని అన్నారు. ప్రజా పాలనాని చెప్పారు కానీ పాలనలో మంత్రుల పాత్ర కనబటం లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, నర్సింలు, ఝరాసంగం సర్పంచ్ వినోద్ బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## జన్ పథ్ ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీతో ముగిసిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమావేశం..

ఢిల్లీలోని 10 జన్ పథ్ ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ గారితో ముగిసిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమావేశం..

దాదాపు 15 నిమిషాల పాటు జరిగిన సమావేశం..

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై రాహుల్ గాంధీ గారికి వివరించిన టీపీసీసీ అధ్యక్షులు..

తాజా రాజకీయ అంశాలపై చర్చించిన ఇరువురు నేతలు

రాష్ట్రంలో పార్టీ పరంగా జరుగుతున్న ఆర్గనైజేషన్ కార్యక్రమాలను స్పష్టంగా వివరించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్..

డీసీసీ అధ్యక్షుల నియామకాలు, జిల్లా కమిటీలు, మండల కమిటీలు, బిఎల్ ఏ నియామకాలు, అనుబంధ సంఘాల నియామకాలు తదితర అంశాలపై సమావేశంలో రాహుల్ గాంధీ గారికి వివరించిన మహేష్ కుమార్ గౌడ్ గారు..

రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కుల ఘనన జరిపి కుల ఘనన సమగ్ర అధికారిక సమాచారాన్ని ప్రకటించినట్టు రాహుల్ గాంధీ గారికి వివరించిన టీపీసీసీ చీఫ్..

దేశంలో చేపడుతున్న మహిళ రిజర్వేషన్ల బిల్లులో బిసి రిజర్వేషన్ల అంశాన్ని కూడా జోడించాలని విజ్ఞప్తి చేసిన మహేష్ కుమార్ గౌడ్..

రాబోయే ఏఐసీసీ జాతీయ ఓబీసీ సలహా మండలి సమావేశాన్ని హైదరాబాద్ లో నిర్వహించాలని కోరిన మహేష్ కుమార్ గౌడ్...

సానుకూలంగా స్పందించిన రాహుల్ గాంధీ..

అంతకు ముందు మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు గారు, రాజ్యసభ ఎంపీ శ్రీ అనిల్ యాదవ్ గారు కూడా రాహుల్ గాంధీ గారితో సమావేశం అయ్యారు..



## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు

### బీసీ రాజ్యాధికార సమితి సీఈఓ పోశాల సరస్వతి

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర): ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి చేపట్టిన సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని బీసీ రాజ్యాధికార సమితి సీఈవో పోశాల్ సరస్వతి అన్నారు. గురువారం తన మహిళా బృందంతో కలిసి ఇబ్రహీంపట్నం ఆర్టీసీ కార్మికులకు డిపో వద్ద సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికులు కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. రాష్ట్ర సాధనకు కారణమయ్యారని ఆమె గుర్తు చేశారు. అటువంటి కీలకపాత్ర పోషించిన ఆర్టీసీ కార్మికులు న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని తెలిపారు. ఉచిత బస్సు పథకం 100 శాతం విజయవంతం కావడానికి ఆర్టీసీ కార్మికులు కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, 2017 తర్వాత పెండింగ్ లో ఉన్న పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి నాయకులు పుణ్యమ్మ, సునీత, ఒరుగంటి కృష్ణ, యాదయ్య, అంజయ్య, పండాల శ్రీనివాస్, శశాంక గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువతలో దాగిఉన్న ప్రతిభను వెలికితీయాలి

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర): గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తే అద్భుతాలను సృష్టిస్తారని వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. యాచారం మండలం కురుమిద్ద గ్రామంలోని యంబి కర్మెల్ ప్రార్థనా మందిరంలో గత మూడు సంవత్సరాలుగా యువతీ యువకులకు ఉచితంగా అందిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడంతో గురువారం సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్ రెడ్డి రంగారెడ్డి శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ మరియు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని, ఈ శిక్షణతో యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో ఇలాంటి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు కావాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. శిక్షణ పొందిన యువత తమ జీవితాల్లో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఉచిత కంప్యూటర్ శిక్షణలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించాలని సూచించారు. అనంతరం చర్చి పాస్టర్, సంఘస్తులను ఎమ్మెల్యే అభినందించారు. అంతకుముందు అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీరాములు, ఏసిపి




కేవీపీ రాజు, సీనియర్ పాస్టర్ రెవరెండ్ జి.డేవిడ్ రాజ్, పాస్టర్ కె.దినాకర్, పాస్టర్ కె.రవీందర్, మాజీ ఉపసర్పంచ్ గోపాలి జోసెఫ్, సంఘం సీనియర్ సభ్యులు కల్లేపల్లి సోమలింగం, పి.పౌలు, జి.లక్ష్మయ్య, జి.రవికుమార్, ఎం.రామచంద్రి, కె.మహేందర్, కె. జాన్, బి.శ్యామ్, పి. రమేష్, టి.కిరణ్, జి.దేవదాస్, జి.కిరణ్, జి.మహేందర్, పి.గణేష్, పి.రమేష్, ఎం.మహేందర్, కె.లాజర్, కె.కృష్ణ, గ్రామ పాలకవర్గ సభ్యులు, సంఘస్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**27 ఏళ్లుగా పేదవారికి అంకితభావంతో సేవలందిస్తున్నాం..**

ఎమ్మాస్ మినిస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రెవరెండ్ డాక్టర్ బీసీ పాల్

కందుకూరు ప్రాంతంలో ఎమ్మాస్ మినిస్ట్రీస్ గత 27 సంవత్సరాలుగా పేదవారి అభివృద్ధి కోసం నిరంతర సేవలు అందిస్తున్నట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రెవరెండ్ డాక్టర్ బీసీ పాల్ తెలిపారు. సమాజంలోని పేద మరియు వెనుకబడిన వర్గాల జీవితాలను మెరుగుపరచడమే




లక్ష్యంగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎమ్మాస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ, ఉచిత కంప్యూటర్ విద్య, ఉచిత వైద్య శిబిరాలు వంటి పలు కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అదనంగా, అనాథ పిల్లల కోసం అనాథాశ్రమాన్ని ఏర్పాటు చేసి వారికి ఆశ్రయం కల్పిస్తూ, వారి భవిష్యత్తును నిర్మించేందుకు కృషి చేస్తున్నారు. యాచారం మండలం కురుమిద్ద గ్రామంలో కూడా సంస్థ సేవలను విస్తరించింది. అక్కడ అనాథ పిల్లల కోసం ప్రత్యేక అనాథాశ్రమం ఏర్పాటు చేయడంతో పాటు, ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం మరియు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడమే లక్ష్యమని డైరెక్టర్ బీసీ పాల్ వివరించారు. అలాగే, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను కూడా ప్రారంభించామని ఆయన తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తరించి, బీదవారి అభివృద్ధికి తమవంతు సహకారం కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మాస్ మినిస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ డాక్టర్ ఎస్.దేవకుమార్, క్రిస్టఫర్ సత్యరాజ్, ట్రెజరర్ కె.ఆనంద్ ప్రేమ్ రాజ్, తదితరులున్నారు.



## పోసానిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం

**- ముఖ్యఅతిథిగా చౌటకూర్ మండలం ఎంపీడీవో శంకర్ ప్రారంభోత్సవం**

చౌటకూర్ ఏప్రిల్ 23( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండలం పరిధిలోని పోసానిపల్లి గ్రామంలో ఓన్నాపురం మన్నె విజయలక్ష్మి భర్త యేసయ్యకు ఇందిరమ్మ ఇల్లు కీలక్ ఇవ్వడం జరిగింది. ఈ రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటకూర్ ఎంపీడీవో శంకర్ ప్రారంభోత్సవం చేశారు.అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఎంపీడీవో శంకర్ గ తెలియజేశారు. గ్రామంలో అందరూ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పోసానిపల్లి గ్రామ సర్పంచ్ పల్లె రేణుక బాలరాజు, ఎంపీఓ పి. సువర్ణ, పంచాయతీ కార్యదర్శి సుకన్య,కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో గర్భిణీ స్త్రీ కి అరుదైన రక్తాన్ని అందించిన ఎన్సిసి లెఫ్టెంట్ కల్నల్ అరవింద్ కుమార్....



అదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక రిమ్స్ లో డెలివరీ నిమిత్తం చికిత్స తీసుకుంటున్న ఇంద్రవెల్లికి చెందిన గర్భిణీ స్త్రీ కి... ఓ నెగటివ్ రక్తం అవసరం కావడంతో... భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు షేక్ షకీల్...కల్నల్ ను సంప్రదించి పరిస్థితి వివరించగా... వెంటనే స్పందించి రిమ్స్కు వచ్చి రక్తదానం చేయడం జరిగింది.. ఈ సందర్భంగా కల్నల్ అరవింద్ కుమార్ మాట్లాడుతూ.... మనం చేసే రక్తదానం ఇతరుల ప్రాణాలు కాపాడుతుందని... ఆపద సమయంలో ప్రతి ఒక్కరూ స్వతహాగా ముందుకు వచ్చి... ఏలాంటి సందేహాలు లేకుండా రక్తదానం చేయాలని... ఇప్పటివరకు తాను 50 ఏళ్ల వయసులో 20 సార్లు రక్తదానం చేశానని తెలిపారు... మేము వెళ్లి కల్నల్ గారిని కలిసి గర్భిణీ స్త్రీ పరిస్థితి చెప్పిన వెంటనే ఆయన స్పందించి రిమ్స్కు కు వచ్చి రక్తదానం చేసిన గొప్ప మహా మనిషి అని ఆయనకు...భీం ఆర్మీ జిల్లా తరపున ప్రత్యేక ధన్యవాదాలు అని...భీం ఆర్మీ జిల్లా అధ్యక్షుడు షేక్ షకీల్ తెలిపారు.

# త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

**- ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి**

**- ఇబ్రహీంపట్నం మున్సిపల్ 20, 24 వార్డుల్లో పర్యటన**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర ) : ప్రస్తుత వేసవిలో ఏండల తీవ్రత నేపథ్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ప్రజలకు తాగునీటి ఎద్దడి కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 20, 24 వార్డుల్లో చైర్మన్ సుదర్శన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ తో కలిసి కాలనీలల్లో పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... ఈ వేసవిలో ఎండలు తీవ్రంగా ఉండటం వల్ల ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో నీటి సమస్య రావద్దని, బోర్లు రిపేర్లు, ట్యాంకర్ల ద్వారా సరఫరా, పైపులైన్ పనులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సమస్య ఉన్న ప్రాంతాల్లో ముందస్తు ప్రణాళికతో నీటిని అందించాలని సూచించారు. నీటి సమస్య ఉన్న వార్డులలో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలన్నారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులు, సిబ్బంది సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, అండర్ డ్రయినేజీ, వీధిలైట్ల, తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఒకవేళ ఎక్కడైనా నీటి సమస్య ఉత్పన్నమైతే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ మంద జయ మహేష్, 24వ వార్డు కౌన్సిలర్ గూడురు గిరి, 12వ వార్డు కౌన్సిలర్ త్రిలోక్ కుమార్, అధికారులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశలను కొనసాగిద్దాం

**- రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి**

**- 30 న చేవెళ్లలో సభను విజయవంతం చేద్దాం**



షాబాద్,ఏప్రిల్ 23(విజన్ ఆంధ్ర) సమాజం కోసం వారి జీవితాలను సైతం త్యాగం చేసిన మహనీయుల ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రంగారెడ్డి జిల్లా గ్రంధాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి సూచించారు.గురువారం షాబాద్ మండలం నాగర్ గూడ చౌరస్తా లో మహనీయుల జాతర కమిటీ ఆధ్వర్యంలో మహనీయుల విగ్రహాల ముందు,లిమహనీయుల జాతరలి గోడపత్రికను , రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహనీయుల ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అన్నారు. సమాజంలోని అసమానతులను తొలగించడానికి వారి జీవితాలను సైతం త్యాగం చేసి, సమాజ శ్రేయస్సుకు కృషిచేసిన, వారి ఆశయాలను నేటి యువత అందుపుచ్చుకొవాలని అన్నారు. ఈనెల 30వ తేదీన చేవెళ్ల పట్టణ కేంద్రంలో జరగబోయే మహనీయుల జాతర కార్యక్రమానికి, ప్రతి గ్రామం నుంచి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, నాగర్ గూడ సర్పంచ్ బండ స్వరూప మహేందర్ గౌడ్, నాగర్ గూడ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బేగరి యాదయ్య, ఉప సర్పంచ్ వేణు గోపాల్ వార్డ్ మెంబర్ మహిపాల్, మహనీయుల జాతర కమిటీ సభ్యులు ఆంజనేయులు, నరేగూడెం నరేందర్ చోక్కంపేట జంగయ్య, మల్కాపురం పాండు, సీనియర్ నాయకులు గోపాల్, ముక్తార్ బాయ్, బాబు మియా గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సమ్మెకు సిపిఐ మద్దతు

తాండూర్, ఏప్రిల్ 23 విజన్ఆంధ్ర : ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.తాండూర్ మండల కార్యదర్శి కొండ బానేష్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు తీవ్రంగా మారాయని తెలిపారు. జీతాల ఆలస్యం, తక్కువ వేతనాలు, కాంట్రాక్ట్ విధానాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం ప్రధాన సమస్యలని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే జీతాల పెండింగులు చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించి, కార్మికులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బిఆర్ఎస్ మద్దతు

**కాంగ్రెస్ ప్రభుత్వంపై దొడ్డి తాతారావు ధ్వజం**

చర్ల, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర) : తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెకు చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ పూర్తి సంఘీభావం ప్రకటించింది. శుక్రవారం చర్లలో జరిగిన నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, కో-కన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్ పాల్గొని కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని 2023 ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చాక కార్మికులను విస్మరించిందని విమర్శించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి వల్ల కార్మికులు రోడ్లపైకి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు

ప్రభుత్వంపై తాతారావు చేసిన ప్రధాన విమర్శలు కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని సమస్యల పరిష్కారానికి చొరవ చూపకుండా, కార్మికులను ప్రభుత్వం మభ్యపెడుతోందని అన్నారు, మండే ఎండల్లో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కార్మికులకు కనీసం నీడ కోసం టెంట్లు వేసుకోనివ్వకుండా పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు, ఆర్టీసీని ప్రైవేటుపరం చేసేందుకు ప్రభుత్వం తెరవెనుక కుట్రలు చేస్తోందని, రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన కార్మికులను మోసం చేయడం దారుణమని ధ్వజమెత్తారు.

ప్రజల ఇబ్బందులను గమనించండి

నేటి నుండి పాఠశాలలకు సెలవులు ప్రారంభమయ్యాయి, గురుకుల పాఠశాలల నుండి విద్యార్థులు తమ ఇళ్లకు చేరుకోవాల్సిన సమయం ఇది. ఆర్టీసీ సమ్మె వల్ల విద్యార్థులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తాతారావు పేర్కొన్నారు, ప్రభుత్వం మొండి వైఖరి వీడి వెంటనే కార్మికులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.



కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్మికులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే మరియు వరల్డ్ బుక్ డే వేడుకలు నిర్వహణ




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23, (విజన్ ఆంధ్ర) : గిరిజన డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే మరియు బుక్ డే వేడుకలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శివకృష్ణ అధ్యాపకులు ఇంగ్లీష్ భాష ప్రాధాన్యతను వివరించారు .గ్లోబల్ కమ్యూనికేషన్, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల కోసం ఇంగ్లీష్ భాష ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ భాష నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. వరల్డ్ బుక్ డే సందర్భంగా కళాశాల గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించబడింది. పుస్తకాలు జ్ఞానం,సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచనలను పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని పుస్తక పఠనము ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి రోజువారీగా పుస్తకపఠనం అలవాటు చేసుకోవాలని ప్రోత్సహించారు. అధ్యాపకులు మరియు విద్యార్థులు ఈ పుస్తక ప్రదర్శనలో ఆసక్తిగా పాల్గొని వివిధ రంగాలకు చెందిన పుస్తకాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ముంతాజ్ బేగం, శిరీష,రామకృష్ణ, సునీల్, జి.లక్ష్మణ్ ,రాజేష్, గణేష్, శ్రీనివాస్ ,జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ముథోల్ లో ఇంధన కొరత




ముథోల్ :ఏప్రిల్ 23:విజన్ ఆంధ్ర. ముథోల్ మండల కేంద్రమైన ముథోల్ లో గత రెండు రోజులుగా పెట్రోల్, డీజిల్ కొరత తీవ్రంగా నెలకొంది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతూ, ప్రత్యామ్నాయ మార్గాల కోసం వెతుకుతున్నారు.

ముథోల్ పట్టణంలోని పెట్రోల్ పంపుల వద్ద 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తున్నాయి. ఇంధనం కోసం స్థానికులు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకు, తానూర్ కు వెళ్లాల్సి వస్తోంది. అధికారులు కొరత లేదని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది.

డీజిల్ కొరత కారణంగా ట్రాక్టర్లు, లారీలు, టిప్పర్లు వంటి భారీ వాహనాలు నిలిచిపోయాయి. పెట్రోల్ పంప్ యజమానులు రెండు రోజుల్లో డీజిల్ వస్తుందని చెబుతున్నా, వాహనదారులు నమ్మడం లేదు. ఇది వాహనదారులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది.

ప్రజలు ఈ పరిస్థితికి అధికారుల పర్యవేక్షణ లోపాన్ని కారణంగా చూపుతున్నారు. సరైన సమయంలో చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇంధన కొరత ఏర్పడిందని వారు వాపోతున్నారు. అధికారులు వెంటనే స్పందించి, ఇంధన సరఫరాను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

ఈ ఇంధన కొరత వల్ల నిత్యవసరాల రవాణా కూడా ప్రభావితమయ్యే అవకాశం ఉంది. తక్షణమే సమస్యను పరిష్కరించకపోతే, ప్రజల ఇబ్బందులు మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

# కులగణన సర్వే వివరాలు విశ్వసనీయమే !

అక్కన్నపేట, విజన్ ఆంధ్ర ఏప్రిల్ 23 : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే వివరాలు విశ్వస నీయమేనని.. కేవలం భూములు, ఆదాయం, వ్యక్తిగత వివరాల్లోనే కొన్ని తేడాలు ఉండవ చ్చని సర్వే వివరాలపై అధ్యయనం చేసిన నిపు ణుల కమిటీ కన్వీనర్ ప్రవీణ్ చక్రవర్తి చెప్పారు. వ్యక్తిగత వివరాల్ని కొందరు సరిగా చెప్పకపోవడంతోనే గణాంకాల్లో తేడాలు ఉండవచ్చని ఆయన వివరిం చారు. రాష్ట్రంలో 1.10 కోట్ల మందికి వార్షిక ఆదాయం రూ. లక్షలోపే ఎలా ఉంటుంది.. అంతకన్నా ఎక్కువగా కనీస వేతనాలు ఉన్నాయి కదా అని మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన ఇలా సమాధానమిచ్చారు. బుధవారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కమిటీ ఉపాధ్యక్షుడు కంచె ఐలయ్య, సభ్యుడు భంగ్యా భూక్యా, ప్రణా ళిక శాఖ ముఖ్య కార్యదర్శి గౌరవ్ ఉప్పల్తో కలసి ఆయన మాట్లాడారు. అధ్యయనంలో గుర్తించిన ముఖ్యాంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కొన్ని కులాల వారు వారి గణాంకాలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తు న్నారని, ఈ సర్వే కచ్చితమని ఎలా చెప్పగలరని ప్రశ్నించగా.. ప్రభుత్వం ఇచ్చిన గణాంకాలపైనే తాము అధ్యయనం చేశామని, ఇతర ఏ డేటాతో పోల్చి చూడలేదని ప్రవీణ్ చక్రవర్తి పేర్కొన్నారు. మొత్తం జనాభాలో బీసీ కులాల వారు 56.4% ఉన్నారన్నారు. తమది ఏ కులం కాదని చెప్పిన వారు ఏకంగా 11,96,482 మంది ఉండటం ఆశ్చర్యకరమని.. దీనిని అందరూ గుర్తిం చాలన్నారు. కంచె ఐలయ్య మాట్లాడుతూ 2027లో నిర్వహించే కొత్త జనాభా లెక్కల సేకరణ వివరాలతో మాత్రమే కులగణన సర్వే గణాంకాలను పోల్చి చూడాలని, మిగిలిన వాటితో పోల్చవద్దని తెలిపారు. శాస్త్రీయ పద్ధతుల్లో ప్రభుత్వం ఈ సర్వే నిర్వహించినట్లు గౌరవ్ ఉప్పల్ తెలిపారు. లి

# అంగరంగ వైభవంగా శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు

## 8వ తరం 12వ మఠాధిపతి శ్రీ వీర ధర్మజా వెంకటాద్రి స్వామి ఆధ్వర్యంలో ఆరాధన ఉత్సవాలు





–బి .మఠం, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర) కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం లోని బ్రహ్మంగారిమఠంలో కాలజ్ఞాన తత్వవేది శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలు మఠాధిపతులు శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు మఠం మేనేజర్ ఈశ్వర చారి, పేర్కొన్నారు భవిష్యత్తు మేనేజర్ పిపిఎన్ ప్రసాద్ తెలిపారు. ఈనెల 23వ తేదీ నుండి 28వ తేదీ వరకు మఠం నందు ఆరాధన ఉత్సవాలు స్తున్నట్లు తెలిపారు జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు శ్రీ పక్కృతాంబ పరిపూర్ణాచార్యులను విశ్వకర్మ పుణ్య దంపతులకు సరస్వతి నదీ తీరములో కీలక నామ సంవత్సర కార్తీక శుద్ధ ద్వాదశి క్రీస్తు శకం 1608 లో జన్మించారు ఆశ్రమని ఆశ్రమంలో శిశువుగా పెరిగారు కర్ణాటకలోని పాపాగ్ని మఠాధిపతులు శ్రీ యనమదల వీరబోచార్య వీర పాపమాంబ పుణ్య దంపతులకు దత్తపుత్రులుగా బాల్యం గడిపారు తదుపరి బనగానపల్లెలోని గరిమిరెడ్డి అచ్చమ్మ వెంకటరెడ్డి దంపతుల ఇంట గోపాలనం చేశారు అక్కడే ఉన్న రవ్వలకొండలో సాంద్ర సింధు వేదమైన కాలజ్ఞానం ఆయన రచించారు, యాగంటి గృహల్లో తపస్సు చేశారు అనంతరం అచ్చమ్మ దంపతులకు బ్రహ్మోపదేశం గావించి ఆ దంపతులు నిర్మించి ఇచ్చిన అన్నా జయ అను బ్రాహ్మణులకు కాలజ్ఞానం బోధించారు వీర బ్రహ్మ స్వామి శిల్పికరించిన వీరభద్ర స్వామి శిలా విగ్రహాన్ని అల్లాడుపల్లెలో ప్రతిష్టించారు అనంతరం కందిమల్లాయపల్లెలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని పెద్ద కొమర్ల శివకోటయ్య చర్య పుత్రిక గోవిందమాంబను వివాహం చేసుకున్నారు వీరికి ఐదు మంది పుత్రులు ఒక పుత్రిక సంతానంగా పొందారు అనంతరం వేదాంత ప్రచారం గావించారు మహమ్మదీయ తెగకు చెందిన సిద్దయ్యను శిష్యుడిగా స్వీకరించారు సిద్ధవటం, కడప, కర్నూలు, బనగానపల్లె నవాబు ల మన్నులను స్వీకరిస్తూ హిందూ మహమ్మదీయ సఖ్యతను జరిగింది మంచి శరీరంలో దేవతలను చూడాలని భార్యను ఖండించిన హరిజనడుగు కక్కయ్యకు జ్ఞానోపదేశం గావించి అతని భార్య ముత్తమ్మ కు మరల జీవం పోశారు అలాగే సిద్ధవటం నవాబుచే గ్రహించిన సుమారు ఏడు ఎకరాల స్థలంలో మఠం నిర్మించుకున్నారు తన పుత్రిక వీర నారాయణమ్మను ఆమె పవిత్ర పరంపరవే అనువంశికంగా మఠాధిపత్యం వహిస్తుందని ఆశీర్వదించారు కలియుగంలో పాపభారం అధికమైనప్పుడు తాను వీర భోగ వసంతరాయులుగా జన్మించి ధర్మసంస్థాపనం గావిస్తానన్నారు క్రీస్తు శకం 16 0 8 లో జన్మించిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి బాహ్య ప్రపంచంలో 85 సంవత్సరాలు గడిపి క్రీస్తు శకం 1693 సంవత్సరానికి సరిహద్దు శ్రీ ముఖనామ సంవత్సర వైశాఖ శుద్ధ దశమి నాడు సజీవ సమాధి నిష్ట వహించారు అప్పటినుండి నేడు శ్రీ పరాభవ నామ సంవత్సర వైశాఖ శుద్ధ దశమి ఆదివారం 26వ తేదీ జరుగు ఆరాధన గురు పూజ మహోత్సవ కార్యక్రమాలకు విరివిగా భక్తులు విచ్చేసి స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని యాజమాన్యం తెలిపారు 23వ తేదీ గురువారం ప్రారంభమైన ఆరాధన ఉత్సవాలలో రాత్రి 7 గంటలకు శేష వాహనోత్సవం రాత్రి 8 కి హరికథా కాలక్షేపం 24వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు ఉత్సవం రాత్రి 8 కి హరికథ కాలక్షేపం పదికి గజ వాహనోత్సవం 25 శనివారం ఉదయం పది నుండి ఉత్సవం రాత్రి పదికి నరానంది ఉత్సవం తదుపరి హరికథా కాలక్షేపం ఉంటుందని తెలిపారు 26వ తేదీ వైశాఖ శుద్ధ దశమి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు దీక్ష బంధనాల అలంకారోత్సవం అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి సజీవ సమాధి నిర్వహించిన పవిత్ర సుదినం అనంతరం రాత్రి 10 గంటలకు హరికథ 11కు ఉత్సవం 27వ తేదీ సోమవారం ఉదయం పదికి పది గంటలకు ఉత్సవం సాయంత్రం 4 గంటలకు బ్రహ్మ రథోత్సవం రాత్రి ఏడుపు గజం గజవాహన ఉత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు 28వ తేదీ మంగళవారం 10 గంటలకు ఉత్సవం మధ్యాహ్నం 12 కు మహా ప్రసాద నీయోగం ఉంటుందన్నారు 6 ఆరు రోజులపాటు నిర్వహించు సున్నా ఆరాధన గురు పూజ ఉత్సవ మహోత్సవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులు దర్శనం చేసుకొనటానికి ప్రత్యేక ఏర్పాట్లను యాజమాన్యం సిద్ధం చేశారు భక్తుల కోసం అన్నదానం, మంచినీటి సౌకర్యం అడుగడుగునా ఏర్పాటు చేశారు మఠం ప్రాంగణమంతా విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా అలంకరించారు మఠం మాడా వీధుల్లో చలువ పందిల్లో ఏర్పాటు చేశారు

నూతన మఠాధిపతులుగా బాధ్యతలు చేపట్టిన ఆధ్వర్యంలో శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామి ఆధ్వర్యంలో మొదటిసారి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు కాబోయే నూతన మేనేజర్ ప్రసాద్ పర్యవేక్షణలో పకడ్బందీగా ఆరాధన ఉత్సవాలను నిర్వహించే విధంగా చర్యలు చేపట్టారు మేనేజర్ ఈశ్వర చారి త్వరలో పదవీ విరమణ కానున్నట్లు వారికి ఇది చివరి ఆరాధన కావడం తో భవిష్యత్ మేనేజర్ తో కలిసి భక్తులకు మెరుగైన వసతులను కల్పిస్తున్నారు ఈ ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లాఎస్పీ ఆధ్వర్యంలో మైదుకూరు డిఎస్పి, సీఐ ల పర్యవేక్షణలో మఠం ఎస్సై శివప్రసాద్ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఆరాధన ఉత్సవాలలో స్థానిక ఎంపీడీవో రామచంద్రారెడ్డి, తహసిల్దార్ పంచాయతీ కార్యదర్శులు విద్యుత్ శాఖ ఏఈ రవిశంకర్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించనున్నారు అన్ని ప్రభుత్వ శాఖల వివిధ రాజకీయ పార్టీల నాయకులు వివిధ జిల్లాల నుండి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఈ ఉత్సవాలలో పాల్గొననున్నారు

# విద్యే ఉన్నత శిఖరాలకు మార్గదర్శి

**- ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- షాబాద్ జూనియర్ కళాశాల ప్రతిభావంతుల విద్యార్థులకు సన్మానం**




షాబాద్,ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర): జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే విద్యే మార్గదర్శి అని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య పేర్కొన్నారు. షాబాద్ మండలంలోని మోడల్ జూనియర్ కళాశాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు గురువారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి తో కలిసి విద్యార్థులను శాలువాలు, జ్ఞాపికలతో గౌరవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు పట్టుదలతో చదువుకుని మరింత ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. భవిష్యత్తులో లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగితే విజయాలు సాధ్యమవుతాయని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశయాలను నెరవేర్చేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపల్ కవిత, సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, అశోక్, లావణ్య చెన్నయ్య, స్వరూప మహేందర్ గౌడ్, మాణిక్యం, పావని చెన్నయ్య, శాంతమ్మ యాదయ్య, నాయకులు జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రఫిక్, సుభాష్ రెడ్డి, అశ్విని, మహేష్, విష్ణువర్ధన్ రెడ్డి, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దోస్త్ సప్లై కొరకై... వాలంటరీ హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటుచేసిన...ఇచ్చోడ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్

ఇచ్చోడ , ఏప్రిల్ 23, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడవ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో డిగ్రీ అడ్మిషన్లకు సంబంధించి దోస్త్ డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ వాలంటరీ హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేయబడిందని ఇచ్చోడ మరియు దాని పరిసర ప్రాంతాలలో ఇంటర్మీడియట్ పాసై డిగ్రీకి అప్లై చేసుకునే విద్యార్థిని విద్యార్థులు డిగ్రీ అడ్మిషన్లలో ఏదైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే ఈ దోస్త్ వాలంటరీ హెల్ప్ లైన్ సెంటర్ నందు సంప్రదించి అట్టి ఇబ్బందులను దూరం చేసుకోగలరని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆది శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది నంబర్లను సెల్ నెంబర్లు: 94 90 139258 9963157298 సంప్రదించగలరని తెలియజేశారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్..



కుకునూరుపల్లి, ఏప్రిల్23, విజన్ ఆంధ్ర : ప్రభుత్వం ఏర్పాటు చేసే వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని దర్గా, రాంపల్లి, రవీంద్ర నగర్ గ్రామాల్లో ఆయన వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పర్శరాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వాసరి లింగారావు, ఆయా గ్రామాల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడలో వైభవంగా దత్తాత్రేయ వార్షికోత్సవం

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న దుద్దిళ్ల శ్రీను బాబు



కాటారం, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఆలయ 5 వ వార్షికోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. రాష్ట్ర ఐ టీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్వగ్రామంలో జరిగిన కార్యక్రమంలో, మంత్రి మాతృ మూర్తి జయశ్రీ, మంత్రి సహోదరుడు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు దంపతులు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు, హోమాలు, యాగాలలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ దత్తాత్రేయ స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి కుటుంబం ఆనందంగా, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో భాగంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు, యాగాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింతగా అలంకరించాయి. భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ పూజ కార్యక్రమంలో ధన్వాడ సర్పంచ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీటూరి మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

# నిరాధార ఆరోపణలపై చర్యలు తీసుకోవాలి

**- రాష్ట్ర జాయింట్ సెక్రటరీ శివ కుమార్**



గజ్వేల్, 23 ఏప్రిల్ 2026 (విజన్ ఆంధ్ర) :సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ శివకుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్ది మహేందర్ రెడ్డి పై కొంత మంది వ్యక్తులు ప్రత్యేకించి మేడ్చల్ జిల్లా కొర్రెముల గ్రామ నివాసి శ్రీకాంత్ చేస్తున్న నిరాధార ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ ఆరోపణలు పూర్తిగా అసత్యమని, క్రీడా అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుల ప్రతిష్టను దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ ప్రచారం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. మద్ది మహేందర్ రెడ్డి కబడ్డీ క్రీడా అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో క్రీడాకారులకు అనేక అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఇలాంటి వ్యక్తిపై అసత్య ఆరోపణలు చేయడం బాధాకరమని, ఇది క్రీడా వాతావరణాన్ని దెబ్బతీసే చర్య అని అన్నారు. అలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్న వ్యక్తిపై కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కూడా విజ్ఞప్తి చేశారు.కబడ్డీ క్రీడను అభివృద్ధి చేయడంలో అసోసియేషన్ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని, యువ ప్రతిభా క్రీడాకారుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని శివ కుమార్ స్పష్టం చేశారు.

## తాడిచెర్లలో చలివేంద్రం ఏర్పాటు

**- ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యం**

**-సర్పంచ్ బండి స్వామి**

మల్హర్, ఏప్రిల్ 22 విజన్ ఆంధ్ర : జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడిచెర్ల గ్రామంలో ప్రజలు మరియు ప్రయాణికుల సౌకర్యార్థం స్థానిక సర్పంచ్ బండి స్వామి ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. పెరుగుతున్న ఎండల దృష్ట్యా, వేసవి కాలంలో బాటసారులు, వాహనదారులు మరియు స్థానిక ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండి స్వామి మాట్లాడుతూ.. ఎండలు తీవ్రమవుతున్న తరుణంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అందుబాటులో ఉన్న చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొబ్బిలి రాజు, వార్డు సభ్యులు పైడాకుల దేవేంద్ర, ఇందారపు శ్యామల, ఇందారపు సారయ్య, కామ బాపు, పర్వీన బేగం, తిర్రి అశోక్, వొన్న తిరుపతి రావు, కొత్తగొల్ల వనమ్మ , మేనం సంగీత రాకేష్, నిరంజన్ రావు, మహేందర్, ఇందారపు చంద్రయ్య, నారమల్ల రాజేశ్వరి, నాయకులు కేసారపు చంద్రయ్య, గంగయ్య, మేనం రాకేష్, సది, సడవలి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కొమురెల్లి మల్లన్న సన్నిధిలో వివాహ శుభలేఖ పూజలు

**- కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్న గూడెం రాములు యాదవ్**

మర్పల్లి ఏప్రిల్ 2 3 (విజన్ ఆంధ్ర):మర్పల్లి మండల పరిధిలోని ప్రముఖులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు,గూడెం రాములు యాదవ్ తన కుమార్తె వివాహ మహోత్సవానికి సంబంధించి గురువారం తొలి శుభకార్యాన్ని దైవ సన్నిధిలో ప్రారంభించారు. తమ ఇలవేల్పు, కులదైవమైన శ్రీ కొమురెల్లి మల్లన్న స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని, వివాహ శుభలేఖను స్వామివారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కుమార్తె వివాహ వేడుకలు ఎటువంటి ఆటంకాలు లేకుండా, అత్యంత వైభవంగా జరగాలని కోరుకుంటూ స్వామివారికి అభిషేకాలు, అర్చనలు జరిపించారు. ఈ సందర్భంగా గూడెం రాములు యాదవ్ మాట్లాడుతూ.. ఏ శుభకార్యం తలపెట్టినా ముందుగా తమ కులదైవమైన మల్లన్న స్వామి ఆశీస్సులు తీసుకోవడం తమ ఆచారమని, స్వామివారి కృపతో వివాహ వేడుక దిగ్విజయంగా జరుగుతుందని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాములు యాదవ్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు. దేవస్థాన అర్చకులు వారికి తీర్థప్రసాదాలను అందజేసి, వేదాశీర్వచనం చేశారు. వివాహ పత్రికా పూజతో రాములు యాదవ్ ఇంట్లో పెళ్లి సందడి అప్పుడే మొదలైంది.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాన్యమైన విద్య – మున్సిపల్ చైర్మన్ వినయ్



స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 23, (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాన్యమైన విద్య లభిస్తుందని తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోని చదివించాలని మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని శివునిపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరయ్యారు. అనంతరం బడిబాట కార్యక్రమ కరపత్రాలను విడుదల చేసి, 6 నుండి 9వ తరగతుల విద్యార్థులకు ఆన్లైన్ ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో చైర్మన్ వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని తెలిపారు. నలుగురు విద్యార్థులు నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ లు పొందడం, క్రీడల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందని అన్నారు. పాఠశాల అభివృద్ధి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ హరినాథ్, కాంప్లెక్స్ హెచ్ఎం కుసుమ రమేష్, హెచ్ఎం శ్రీధర్, ప్రవీణ్ కుమార్, శ్రీనికాంత్, జి రవి, లక్ష్మీ ప్రసాద్, వసంత కుమారి, శ్రీనాథ్, యాదగిరి, కృష్ణవేణి పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై కొయ్యూరు పోలీసుల దాడులు 20 లీటర్ల సారా స్వాధీనం



మల్హర్, ఏప్రిల్ 23 విజన్ ఆంధ్ర : మండలంలోని అడువాలపల్లి గ్రామంలో కొయ్యూరు పోలీసులు గురువారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. గ్రామ శివారులో అక్రమంగా నాటు సారా తయారు చేస్తున్నారన్న నమ్మదగిన సమాచారంతో పోలీసులు ఈ తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో సుమారు 20 లీటర్ల నాటు సారాతో పాటు, సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 150 లీటర్ల బెల్లం పానకాన్ని పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బెల్లం పానకాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఈ ఘటనపై కొయ్యూరు ఎస్ఐ–2 రజన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా నాటు సారా తయారు చేసినా లేదా విక్రయించినా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు. ఈ దాడుల్లో కొయ్యురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డ్యాన్స్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

### డ్యాన్స్ మాస్టర్ గిరి యోగేష్

ముధోల్:23ఏప్రిల్:విజన్ ఆంధ్ర: ఈనెల 26వ తేదీ నుండి ప్రారంభమయ్యే డ్యాన్స్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఓం శ్రీ కళానిలయం డ్యాన్స్ మాస్టర్ గిరి యోగేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో డ్యాన్స్ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ తరగతులు నెల రోజులపాటు క్లాసికల్ భరతనాట్యం, కూచిపూడి, ఫ్లోక్, వెస్ట్రన్ లను నేర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. డ్యాన్స్ తరగతులు కేవలం వినోదం మాత్రమే కాకుండా, శారీరక దృఢత్వాన్ని పెంచుతాయని, సెలవులను సృజనాత్మకంగా మార్చుకోవడానికి సహాయ పడతాయన్నారు. ఆసక్తి గలవారు 89787 50047,90006 54103 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

## తపాలాపూర్ గ్రామ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ కార్యక్రమం



జన్నారం, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర) : తపాలపూర్ గ్రామంలో వున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సెరమెరి కార్యక్రమా న్ని ఘనంగా నిర్వహించారు. జన్నారం మండలం లోని తపాలపూర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్న త పాఠశాలలో 2025–26 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు గురువారం రోజున గ్రాడ్యుయేషన్ సెరమెరి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ప్రధానోపాధ్యాయులు దుంపల తిరుపతి గ మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ సెరమెరి అనేది యూనివర్సిటీలలో నిర్వహిస్తుంటారని ఇలాంటి కార్యక్రమం మా పాఠశాలలో నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ఇ లాంటి వినూత్న అభివృద్ధి కార్యక్రమాలను తల్లి దండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ, తమ పిల్ల లను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు . ప్రైవేట్ పాఠశాలల్లో వెయిల డబ్బు ఖర్చు చేసుకొ ని చదివించాల్సిన అవసరం లేదని మంచి నాణ్య మైన చదువు చెప్పే ఉపాధ్యాయులు మా పాఠశా లలో ఉన్నారని పాఠశాల ఉపాధ్యాయులను ఆ యన అభినందించారు. అనంతరం విద్యార్థులం దరికీ గ్రాడ్యుయేషన్ సెరమెరి పట్టాలను అందించా రు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, గోపాల్, రామారా వు, శ్రీనివాస్, శరిష్మా, విద్యార్థు ల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



మల్హర్, ఏప్రిల్ 23 విజన్ ఆంధ్ర : మండలంలోని తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) ఆధ్వర్యంలో గురువారం తాడిచెర్ల, పెద్దతుండ్ల మరియు అడువాలపల్లి గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ అఫీషియల్ పర్సన్ ఇంచార్జ్ దిలీప్ రెడ్డితో పాటు మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బండి స్వామి, బండారి నర్సింగం, అజ్మీర సారక్కలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు తమ ధాన్యాన్ని ప్యాడి క్లీనర్స్ ద్వారా శుభ్రం చేసుకుని, తేమ శాతం 17 మించకుండా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎఫ్.ఏ.క్యూ నిబంధనలు పాటిస్తూ, సంబంధిత ఏఈఓ వద్ద టోకెన్ పొందిన రైతుల ధాన్యాన్ని ప్రాధాన్యత క్రమంలో కొనుగోలు చేస్తామన్నారు. ముఖ్యంగా పేమెంట్ ప్రక్రియలో జాప్యం జరగకుండా ఉండాలంటే, రైతులు తమ ఆధార్ కార్డుకు మొబైల్ నంబర్ అనుసంధానం తప్పనిసరిగా చేసుకోవాలని, ఓటీపీ ఆధారంగానే కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బొల్లపెల్లి శ్రీజ, దుబ్బపేట ఉప సర్పంచ్ భుక్య రవీందర్, తాడిచర్ల ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు,వార్డ్ సభ్యులు వోన్న తిరుపతి రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల ఓదెలు, లింగంపల్లి నర్సింగ రావు, మాజీ సర్పంచ్ బానోతు రాజు నాయక్, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ మెరుగు రాజయ్య, మండల నాయకులు బాలాజీ ఏఈఓలు పృథ్వీ, శిరీష, సీఈఓ సంతోష్‌తో పాటు పలువురు రైతులు, హమాలీలు, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి సర్పంచ్ బండి స్వామి ఆర్థిక సాయం

మల్హర్, ఏప్రిల్ 23 విజన్ ఆంధ్ర : మల్హర్ రావు మండలంలోని ఇప్పలపల్లి గ్రామ పంచాయతీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి గురువారం తాడిచర్ల గ్రామ సర్పంచ్ బండి స్వామి తన ఉదారతను చాటుకున్నారు. ఆలయ నిర్మాణ పనుల నిమిత్తం తన వంతు సహకారంగా రూ. 5,016/– నగదును ఆలయ కమిటీ సభ్యులకు చందా రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని, ఆలయ నిర్మాణం త్వరగా పూర్తి కావాలని ఆకాంక్షించారు. బండి స్వామి దాతృత్వానికి ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆంజనేయ స్వామి వారి కృపాకటాక్షాలు బండి స్వామి పై ఉండాలని వారు ఆ భగవంతుని ప్రార్థించారు.





## కళాశాలకు కొత్త ప్రిన్సిపాల్‌గా ఎం. పవన్ కుమార్ బాధ్యతలు స్వీకారం.

టేకులపల్లి, విజన్ ఆంధ్ర ఏప్రిల్ 23: ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ అధ్యాపకులకు ప్రిన్సిపాల్ పదోన్నతులు కల్పించిన నేపథ్యంలో, ఖమ్మం జిల్లా శాంతినగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణిత శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న 2008 బ్యాచ్‌కు చెందిన ఎం. పవన్ కుమార్ కి ప్రిన్సిపాల్‌గా పదోన్నతి లభించింది. ఈ క్రమంలో ఆయన టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బసవమ్మ, ముంతాజ్ అలీ, యాకూబ్, వరలక్ష్మి, ప్రమోద్ కుమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే అధ్యాపకేతర సిబ్బంది గిరి ప్రసాద్, సాంబయ్య తదితరులు హాజరయ్యారు. కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని, విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటానని నూతన ప్రిన్సిపాల్ ఎం. పవన్ కుమార్ తెలిపారు.

# ప్రజల ముంగిటకే ఎమ్మెల్యే: వాంబే హౌస్ కాలనీలో సమస్యల పరిష్కారానికి హామీ

**- పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనే లక్ష్యం**

**- బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర): నియోజకవర్గంలోని ప్రతి అడుగులో అభివృద్ధిని పరుగులు తీయిస్తామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను మరింత ఆధునీకరిస్తామని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పేర్కొన్నారు. గురువారం నాడు 126- జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని వాంబే హౌస్ కాలనీలో అధికారులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు. కాలనీ వాసుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

క్షేత్రస్థాయిలో సమస్యల పరిశీలన

పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే వివేకానంద్ కి కాలనీవాసులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. కాలనీలో ప్రస్తుతం ఉన్న భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను విస్తరించాలని, పెరుగుతున్న జనాభాకు సరిపడా త్రాగునీటి సరఫరా సామర్థ్యాన్ని పెంపొందించాలని కోరారు. అలాగే, ప్రధాన కూడళ్లతో పాటు సందులలో నూతన వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, పాడైన అంతర్గత రోడ్ల స్థానంలో కొత్త సీసీ రోడ్లను నిర్మించాలని విన్నవించారు.

అభివృద్ధికి అంకితం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... "వాంబే హౌస్ కాలనీ అభివృద్ధికి మేము ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నాం. ఇప్పటికే ఇక్కడ అనేక అభివృద్ధి పనులు పూర్తి చేశాం. అయితే, మారుతున్న కాలం, పెరుగుతున్న జనాభా దృష్ట్యా వసతులపై అదనపు భారం పడుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ, నీటి సరఫరా, విద్యుత్ దీపాలు, రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాను. రానున్న రోజుల్లో కాలనీ రూపురేఖలు మార్చేలా నిధులు కేటాయిస్తాం."ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు మురళి, ప్రధాన కార్యదర్శి మౌనిక, మాజీ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్ పాల్గొన్నారు. వారితో పాటు శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు బాబు గౌడ్, పాపులు గౌడ్, విటల్, దాసు, మల్లేష్ గౌడ్, శశిధర్ ముదిరాజ్, ప్రభాకర్, మెట్ల శీను, సాయి తేజ, గోపాల్, మహేందర్, నాని, ముంతాజ్, అంజి, భూపతి రెడ్డి, త్రివేణి, అధిక సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ బి జె పి ఆధ్వర్యంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు

# మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం నిన్న గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి పై మల్లికార్జున ఖర్గే చేసిన అనుచిత వాక్య నిరసనగా దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బైరపాక కుమార్ మండల ప్రధాన కార్యదర్శి బచ్చు శివ ప్రసాద్ రెడ్డి, జిల్లా నాయకులు గంకిడి వెంకట్ రెడ్డి .నాగవల్లి యుగెందర్ దుస్సా రాములు మండల ఉపాధ్యక్షులు గుర్రాల శ్రీనివాస్ ఎస్సి మోర్చ అధ్యక్షుడు గంగారపు రమేష్ బిజెవైయం అధ్యక్షుడు గాజా శ్యాంసుందర్ఓ బి సి మోర్చ అనిరుద్, మండల నాయకులు శ్రీరాముల విజయ్ మోరె రాజెందర్ చింత రఘువీర్,తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో

# చలివేంద్ర ప్రారంభం




దౌల్తాబాద్ ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర) : వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం గోకాఫసల్ వాద్ గ్రామంలో రాష్ట్రంలో ఎండ తీవ్రతలు పెరగడంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ మల్లమ్మ తో కలిసి ఉపసర్పంచ్ చంద్రప్ప గ్రామ బస్టాండ్ దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాట్లాడుతూ ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని గ్రామస్తులు మధ్యాహ్నం పూట బయటకు వెళ్లరాదు అన్నారు ఎలాంటి కార్యక్రమాలైనా ఉదయం తొందరగా పూర్తి చేసుకోని మధ్యాహ్నం కల్లా ఇంటికి చేరుకోవాలన్నారు. వేసవిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అత్యవసర పరిస్థితి లో మాత్రమే బయటికి రావాలన్నారు. చిన్నపిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నా రు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్లు వినోద్. అశోక్ గౌడ్తో పాటు మాధవరెడ్డి కొండ శ్రీనివాస్ తిరుపతి గౌడ్ సాయిలు కాశప్ప గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేసవి సెలవులు ప్రారంభం

## - తల్లితండ్రులకు ఉపాధ్యాయుల సూచనలు

అక్కన్నపేట, విజన్ ఆంధ్ర ఏప్రిల్ 23 : ఈ విద్యాసంవత్సరానికి 23 ఏప్రిల్26 తో పనిదినం ముగియగా, ఈరోజునుండి పాఠశాలలకు వేసవి సెలవులు ప్రారంభమవుతున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థుల భద్రతపై తల్లితండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. సంవత్సరంలో ఎక్కువ కాలం పిల్లలు పాఠశాలల్లో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఉంటారని, అయితే వేసవి సెలవుల రెండు నెలలు పూర్తిగా తల్లితండ్రుల బాధ్యతగా ఉంటుందని వారు తెలిపారు. వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పిల్లలను అవసరమైతే తప్ప బయటకు వెళ్లనివ్వకుండా చూడాలని సూచించారు.

చెరువులు, బావులు వంటి ప్రమాదకర ప్రాంతాలకు పిల్లలు వెళ్లకుండా పర్యవేక్షణ అవసరమని, మిట్టమధ్యాహ్నం సమయంలో సైకిళ్ళు తొక్కుతూ బయట తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, పెద్దలకు తెలియకుండా ఇంట్లోని వాహనాలను తీసుకెళ్లడం వంటి ప్రమాదకర చర్యలను నిరోధించేందుకు వాహనాల తాళాలను పిల్లలకు అందుబాటులో ఉంచకూడదని హెచ్చరించారు. అలాగే, మొబైల్ ఫోన్ల వినియోగాన్ని పరిమితం చేయాలని, అధికంగా వినియోగిస్తే పిల్లలు ఆహారం, విశ్రాంతి వంటి విషయాలను కూడా విస్మరించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. సెలవుల సమయంలో పిల్లలు క్యారమ్, చెస్ వంటి ఇంటి లోపలి ఆటలు ఆడేలా, అలాగే గణితం, ఇంగ్లీష్, తెలుగు వంటి పాఠ్యాంశాలతో పాటు కథల పుస్తకాలు చదివేలా ప్రోత్సహించాలని సూచించారు. చెడు సావాసాల నుండి పిల్లలను దూరంగా ఉంచడం తల్లితండ్రుల ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు. ఈ రెండు నెలల పాటు తల్లితండ్రులు జాగ్రత్తగా పిల్లలను సంరక్షిస్తే, మిగతా కాలంలో వారి విద్యాభ్యాస బాధ్యతను ఉపాధ్యాయులు సమర్థవంతంగా నిర్వహిస్తారని తెలిపారు. "నేటి బాలలే రేపటి భవిష్యత్తు" అని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలకు రీజినల్ ప్రెసిడెంట్-13గా వాడేకర్ లక్ష్మణ్ ఏకగ్రీవ ఎన్నిక

బైంసా : ఏప్రిల్ 23 : విజన్ ఆంధ్ర : విశాఖపట్నం నగరంలో 18 మరియు 19 తేదీలలో నిర్వహించిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్ కాన్ఫరెన్స్ అత్యంత ఘనంగా, విజయవంతంగా జరిగింది. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రముఖ ట్రైనర్లు, నాయకులు, సేవాభావం గల వ్యక్తులు పాల్గొన్న ఈ కాన్ఫరెన్స్లో పలు ముఖ్య నిర్ణయాలు తీసుకోగా, నాయకత్వ బాధ్యతల కోసం ఎన్నికలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్ స్ఫూర్తి అధ్యక్షులు, ప్రముఖ మోటివేషనల్ ట్రైనర్ మరియు సమాజ సేవకుడు అయిన వాడేకర్ లక్ష్మణ్ గారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలకు రీజినల్ ప్రెసిడెంట్-13గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం. ఆయనకు ఈ బాధ్యత ఇవ్వడం ద్వారా సంస్థ ఆయనపై ఉంచిన నమ్మకం స్పష్టంగా కనిపించింది.

సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న నాయకుడు వాడేకర్ లక్ష్మణ్ గారు గత కొన్ని సంవత్సరాలుగా విద్యా మరియు వ్యక్తిత్వ వికాస రంగంలో అహర్నిశలు కృషి చేస్తున్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్, నిర్మల్ మరియు పరిసర జిల్లాల్లోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో వేలాది మంది విద్యార్థులకు ఉచితంగా వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.

విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, జీవిత విలువలు పెంపొందించడానికి ఆయన చేపట్టిన కార్యక్రమాలు విశేష ఫలితాలు అందించాయి. అనేక మంది విద్యార్థులు ఆయన శిక్షణ ద్వారా ప్రేరణ పొందుతూ తమ జీవితాల్లో మార్పును సాధించారు.

ట్రైనర్ల తయారీలో కీలక పాత్రలి విద్యార్థులకే కాకుండా, ట్రైనర్ల తయారీలో కూడా వాడేకర్ లక్ష్మణ్ గారు కీలక పాత్ర పోషించారు. అనేకమంది యువతకు ట్రైనింగ్ ఇచ్చి, వారిని సమర్థవంతమైన ట్రైనర్లుగా తీర్చిదిద్దారు. ఈ విధంగా ఆయన ప్రభావం ఒక వ్యక్తి వరకు పరిమితం కాకుండా, సమాజవ్యాప్తంగా విస్తరించింది.

- సేవా కార్యక్రమాల్లో ముందంజ

విద్యా రంగంతో పాటు సమాజ సేవలో కూడా లక్ష్మణ్ గారు ఎప్పుడూ ముందుంటారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద ప్రజలకు, విద్యార్థులకు సహాయం అందిస్తున్నారు. ముఖ్యంగా ఉచిత శిక్షణలు, అవగాహన కార్యక్రమాలు, సామాజిక సేవలు నిర్వహించడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకువస్తున్నారు.

- ప్రముఖుల చేత అపాయింట్మెంట్ లెటర్ అందజేత

ఈ కాన్ఫరెన్స్లో ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వర్ రావు, పాస్ట్ నేషనల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ , నేషనల్ ప్రెసిడెంట్ కె. మాధవి, ఓఎస్ రామచంద్రుడు గారు, ఎన్వైబి శ్యాం రాథోడ్ గారు మరియు ఇతర ప్రముఖులు కలిసి వాడేకర్ లక్ష్మణ్ గారిని రీజినల్ ప్రెసిడెంట్-13గా అధికారికంగా ఎన్నుకుని అపాయింట్మెంట్ లెటర్ అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ లక్ష్మణ్ గారి సేవలు, కృషి, నాయకత్వం ప్రశంసనీయం అని కొనియాడారు.

లక్ష్మణ్ గారి స్పందన

ఈ సందర్భంగా వాడేకర్ లక్ష్మణ్ గారు మాట్లాడుతూ "నాపై నమ్మకం ఉంచి ఈ గొప్ప బాధ్యతను అప్పగించిన ఇంపాక్ట్ కుటుంబానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల రీజినల్ ప్రెసిడెంట్-13గా నా బాధ్యతలు మరింత పెరిగాయి. ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ మరింత మంది యువత, విద్యార్థుల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడానికి కృషి చేస్తాను" అని తెలిపారు.

అలాగే ఆయన సంస్థ అభివృద్ధి కోసం, సమాజ సేవ కోసం తన పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

జిల్లాకు గౌరవం -- యువతకు ప్రేరణ

వాడేకర్ లక్ష్మణ్ గారి ఎన్నికతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలకు గౌరవం దక్కిందని, ఆయన ప్రయాణం యువతకు గొప్ప ప్రేరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. సాధారణ కుటుంబం నుండి ప్రారంభమైన ఆయన ప్రయాణం, కృషి, సేవాభావం ద్వారా ఈ స్థాయికి చేరుకోవడం నిజంగా అభినందనీయమని తెలిపారు.

ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్ కాన్ఫరెన్స్లో వాడేకర్ లక్ష్మణ్ గారి ఏకగ్రీవ ఎన్నిక సంస్థకు, సమాజానికి మరింత సేవ చేయాలనే సంకల్పానికి నిదర్శనం. ఆయన నాయకత్వంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు, శిక్షణలు నిర్వహించి సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తమవుతోంది.



## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

ముధోల్ :ఏప్రిల్ 23:విజన్ ఆంధ్ర : ముధోల్ మండలం రాంటెక్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు వేసవి తాపం నుండి ఉపశమనం కల్పించేందుకు మజ్జిగ పంపిణీ చేశారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో కూలీల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు.

రాంటెక్ గ్రామంలో ఎండల తీవ్రత పెరగడంతో, ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు వడదెబ్బ వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా మజ్జిగ పంపిణీ చేశారు. ఇది కూలీలకు తక్షణ ఉ పశమనాన్ని అందించింది. ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ, వేసవిలో కూలీలకు నీటితో పాటు మజ్జిగను అందుబాటులో ఉంచడం ద్వారా వారి ఆరోగ్యాన్ని కాపాడటమే తమ లక్ష్యమని తెలిపారు. ఇది ప్రభుత్వ యంత్రాంగం యొక్క సామాజిక బాధ్యతను తెలియజేస్తుంది. ఈ కార్యక్రమంలో రాం టెక్ సర్పంచ్ గంగాధర్, మచ్కల్ సర్పంచ్ ఆత్మ స్వరూప్, ఏపీఓ శిరీష, హౌసింగ్ ఏఈ మనోజ్, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు. వీరి సహకారంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లోని కార్మికులకు భరోసాను కల్పిస్తాయి. రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి సహాయక చర్యలు కొనసాగే అవకాశం ఉంది.

## ప్రజల పక్షాన కూన శ్రీశైలం గౌడ్: సమస్యల పరిష్కారమే ధ్యేయం

### వినతులతో పోటెత్తిన షాపూర్ నగర్ నివాసం..
### తక్షణమే స్పందించిన మాజీ ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నిరంతరం ప్రజా సేవలో నిమగ్నమవుతున్నారు. గురువారం షాపూర్ నగర్‌లోని ఆయన నివాసం నియోజకవర్గ ప్రజలు, వివిధ కాలనీల ప్రతినిధులతో సందడిగా మారింది. ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుంటూ, వారికి అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు.

**సమస్యలపై సమరశంఖం – అధికారులతో ఫోన్లో చర్చలు**

నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ కాలనీల్లో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు.

కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, అంతర్గత రోడ్ల మరమ్మతులు.
డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, స్వచ్ఛమైన మంచినీటి సరఫరా.
కాలనీలలో నిలిచిపోయిన వీధి దీపాల (స్ట్రీట్ లైట్స్) ఏర్పాటు.
వినతి పత్రాలను స్వీకరించిన ఆయన వెంటనే స్పందించారు. సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి, ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించారు. కొన్ని అత్యవసర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించగా, అధికారులు సానుకూలంగా స్పందించారు. శుభకార్యాల్లో భాగస్వామ్యం ప్రజా సమస్యలతో పాటు, స్థానిక నాయకులు, కార్యకర్తల వ్యక్తిగత శుభకార్యాల్లోనూ ఆయన పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. జగద్గిరిగుట్టకు చెందిన కాంగ్రెస్ నాయకుడు శ్రావణ్ నూతనంగా కొనుగోలు చేసిన కారును కూన శ్రీశైలం గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రావణ్‌కు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు అందించిన శుభకార్యాల ఆహ్వాన పత్రికలను ఆయన సాదరంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. కూన శ్రీశైలం గౌడ్ చొరవ పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సిపిఐ, ఏఐటీయూసీ మద్దతు

### రెండవ రోజు డిపోల కు పరిమితమైన బస్సులు.....

బాన్సువాడ ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర). ఆర్టీసీ కార్మికుల సమ్మెకు గురువారం సిపిఐ, ఏఐటియుసి మద్దతు తెలిపారు. ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా బాన్సువాడ బస్సు డిపో వద్ద కు సిపిఐ ఏఐటియుసి నాయకులు వెళ్లి సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ , ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుభాస్. రాములు మాట్లాడుతూ. ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మె న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు నిర్వహిస్తున్నారని ప్రభుత్వం స్పందించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. రెండవ రోజు బస్సులు డిపోలకు పరిమితం అయ్యాయి కార్మికులకు పని భారం పెరిగిందని, నేటి వరకు వేతన సవరణ చేయకపోవడం సరైన పద్ధతి కాదని ఆయన తెలిపారు. బాన్సువాడ ఆర్టీసీ కార్మికులు న్యాయబద్ధంగా శాంతి యుతం గా నిరసన తెలుపుతున్న కార్మికులు యొక్క టెంట్ ను పోలీసు శాఖ వాళ్ళు అకారణం గా తొలగించడం సరైన పద్ధతి కాదని ఆయన తెలిపారు. ఏఐటీయూసీ బాన్సువాడ డివిజన్ కార్యదర్శి డి శంకర్ మాట్లాడుతూ. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ కార్మికులకు పని భారం పెరిగిందని ఆయన తెలిపారు. ఆర్టీసీ ని ప్రభుత్వం లో విలీనం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సతీష్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి!

### - రెండో రోజుకు చేరిన సమ్మె.. జీడిమెట్ల డిపో వద్ద హోరెత్తిన నిరసన
### - సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ డిమాండ్.. కార్మికులకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23 విజన్ ఆంధ్ర: తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె రెండో రోజుకు చేరింది. గురువారం జీడిమెట్ల డిపో ఎదుట నిర్వహించిన కార్మికుల మహా ధర్నాకు సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు ప్రత్యక్షంగా హాజరై తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

**హామీలు ఇచ్చి రెండేళ్లయినా అడుగు పడలేదు!**

ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన 32 హామీలను తుంగలో తొక్కిందని ఉమామహేష్ విమర్శించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని. పెండింగ్‌లో ఉన్న రెండు పీఆర్సీ లను వెంటనే అమలు చేస్తామని. కార్మిక యూనియన్లను పునరుద్ధరిస్తామని. ఇలా అనేక వాగ్దానాలు చేసిన ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు గడుస్తున్నా ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని ధ్వజమెత్తారు. గడిచిన ఏడాది కాలంగా కార్మికులు మొరపెట్టుకుంటున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే నేడు అనివార్యంగా సమ్మె బాట పట్టాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు.

"సమ్మె వల్ల ప్రజలు ఇబ్బంది పడుతుంటే ఆ నిందను కార్మికులపై నెట్టడం ప్రభుత్వానికి తగదన్నారు. చర్చలకు పిలిచి సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది. ఈ సమ్మె చరిత్రలో నిలిచిపోయేలా కార్మికులు ఐక్యంగా పోరాడాలి అని" జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు.

**ప్రభుత్వ కుట్రలను తిప్పికొడతాం**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్, సిపిఐ మండల కార్యదర్శి కె. స్వామి మాట్లాడుతూ.. సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ప్రభుత్వం ఎన్ని కుయుక్తులు పన్నినా కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేస్తున్నారని కొనియాడారు. ఆర్టీసీ కార్మికులకు అండగా రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ, ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు పోరాటంలో పాల్గొంటాయని హెచ్చరించారు. ఈ ఆందోళనలో ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు, ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాస్, జేఏసీ నాయకులు రాజు, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి డానియల్, నాయకులు గోవర్ధన్, గీత, ఖయ్యూం, రాజేష్, నారాయణతో పాటు వందలాది మంది కార్మికులు పాల్గొని ప్రభుత్వంపై నినాదాలతో హోరెత్తించారు.

## ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

### -- ట్రాక్టర్ -ద్విచక్ర వాహనం ఢీ....
### -- మాదారం గ్రామవాసి వేముల భాగ్యలక్ష్మి మృతి



కారేపల్లి,ఏప్రిల్ 23(విజన్ ఆంధ్ర) ట్రాక్టర్ డీ కొట్టడంతో మాదారం గ్రామానికి చెందిన వేముల భాగ్యలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం పాత లింగాల స్టేజి వద్ద చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే..కారేపల్లి మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన వేముల భాగ్యలక్ష్మి (33) ఆమె భర్త వేముల గోవిందరాజులు బైక్ పై మాదారం నుండి ఖమ్మం వెళ్లే క్రమంలో ఇల్లెందు ఖమ్మం ప్రధాన రహదారి పాత లింగాల స్టేజి వద్ద వారు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ బలంగా ఢీకొట్టింది.బైక్ పై వెనుక కూర్చున్న భాగ్యలక్ష్మి ట్రాక్టర్ డీ కొనడంతో కింద పడిపోయింది.దీంతో ట్రాక్టర్ టైర్ ఆమె తలపై ఎక్కడంతో అక్కడికక్కడే మృతి చెందింది.పాత లింగాల చెరువు నుండి జాస్తిపల్లి వైపు మట్టి తోలకాలు జోరుగా జరుపుతున్న ట్రాక్టర్ డ్రైవర్ పాత లింగాల స్టేజి వద్ద రోడ్డు దాటే క్రమంలో నిర్లక్ష్యంగా ఉండడం వల్లే మోటార్ సైకిల్ ని ఢీ కొట్టి మహిళా మృతికి కారణమైనట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ట్రాక్టర్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.కాగా వేముల భాగ్యలక్ష్మి మృతితో మాదారం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# భగీరథుని త్యాగం.. సేవాభావానికి నిత్యస్ఫూర్తి

## - ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు
## - ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర): మానవాళి సంక్షేమం కోసం ఆకాశ గంగను భువికి తెచ్చిన భగీరథ మహర్షి త్యాగం, ఆయన సేవాభావం నేటి తరానికి నిత్యస్ఫూర్తిదాయకమని బిఆర్ఎస్ ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకొని జగద్గిరిగుట్టలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**అసాధ్యం సుసాధ్యం: ఎమ్మెల్యే కేపీ**

అనంతరం వివేకానంద్ మాట్లాడుతూ.. కఠోర దీక్షతో గంగమ్మను ధరణికి రప్పించిన భగీరథుని సంకల్పం, సంకల్పబలం ఉంటే ఈ ప్రపంచంలో అసాధ్యం అనేది ఏదీ లేదని నిరూపించిందన్నారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సగర సంఘం అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సగర సంఘం అధ్యక్షులు సుదర్శన్ సాగర్, వైస్ చైర్మన్ రాములు సాగర్, ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్ భీమయ్య సాగర్, మాజీ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్ లు పాల్గొన్నారు. వీరితో పాటు శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కొండయ్య సాగర్, రామకృష్ణ సాగర్, బాబు గౌడ్, పాపులు గౌడ్, విటల్, దాసు, మల్లేష్ గౌడ్, శశిధర్ ముదిరాజ్, ప్రభాకర్, మెట్ల శీను, గోపాల్, మహేందర్, నాని, ముంతాజ్, అంజి, భూపతి రెడ్డి, త్రివేణి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# లెనిన్ బోధనలు పీడిత ప్రజలకు దిక్సూచిలు

## ఆయన చూపిన మార్గం నేటికీ స్ఫూర్తిదాయకం



కారేపల్లి,ఏప్రిల్ 23(విజన్ ఆంధ్ర) ప్రప్రథమ సోషలిస్టు రాజ్య నిర్మాత,ప్రపంచ కార్మిక వర్గ విముక్తి నేత కామ్రేడ్ వ్లాదిమిర్ ఇలిచ్ లెనిన్ జయంతిని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకొని కారేపల్లి మండలం మాదారం పేరుపల్లి గ్రామాలలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కారేపల్లి మండల కార్యదర్శి వై.ప్రకాష్ ఆధ్వర్యంలో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ సాయుధ పోరాటం నక్సల్బరీ శ్రీకాకుళం జల్ జంగిల్ జమీన్ కొమరం భీమ్ పోరాటాల స్ఫూర్తితో భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం నయా రివిజనిస్టు విధానాలకు వ్యతిరేకంగా సాయుధ ప్రతిఘటన పోరాటాల ద్వారానే ఈ దేశ విముక్తి లక్ష్యంగా 1969 ఏప్రిల్ 22న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆవిర్భవించిందని అన్నారు. నాటినుండి నేటి వరకు గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాల వెలుగులో కార్మిక కర్షక విద్యార్థి యువజన మహిళల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిందని,నేటి వరకు రాజ్యం జరిపిన దాడులలో ఎన్కౌంటర్లో వివిధ రూపాలలో దాదాపు 15వేల మంది వీరులు వీర వనితలు అమరులై ఆత్మ బలిదానాలు చేశారన్నారు.నేడు కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలపై ఫాసిస్టు ధమనకాండ కొనసాగిస్తూ హిందుత్వ మనువాద సిద్ధాంతాన్ని ఆచారాలను ప్రజలపై నిర్బంధంగా రుద్దుతూ ప్రశ్నించే గొంతులను నొక్కి వేస్తున్నారని ఆదివాసులు గిరిజన మైనార్టీ దళితులపై నిత్యం వివిధ రూపాలలో దాడులు కొనసాగిస్తూ ధమనకాండ మానవ హననం కొనసాగిస్తుందన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ పరిశ్రమలను భూములను కనీజ సంపదను బహుళజాతి కంపెనీలకు ప్రైవేటు వ్యక్తులకు ఆదాని అంబానీలకు తాకట్టు పెట్టినారని దీనికి వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు ఐక్యమై పోరాటాలలో ప్రజా ఉద్యమాలలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు కోయిల శ్రీనివాస్,కంచర్ల శ్రీనివాస్ రెడ్డి,బి.వీరు,కావేటి నాగేశ్వరరావు, వై.జానకి,గడ్డం వెంకన్న,అల్లెం గురవయ్య, బైరుమల్ల లక్ష్మయ్య,చంద్రయ్య,సుగుణ, మంగమ్మ,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



# అంగన్వాడి కేంద్రాలు పోషకాహారం, విద్య,ఆరోగ్యానికి నిలయాలు

## -అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయాలి
## -ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి

కొత్తగూడెం అర్బన్ ఏప్రిల్ 23(విజన్ ఆంధ్ర) : పోషకాహారం విద్య ఆరోగ్యం పట్ల అంగన్వాడి టీచర్లు ఆయాలు శ్రమ వేల కట్టలేనిది సూపర్వైజర్ పార్వతి కొనియాడారు. గురువారశి నాడు 19 డివిజన్ చిట్టి రామవరం సెంటర్లో జరిగిన పోషణ్ పక్వాడ్ లో ఆమె మాట్లాడుతూ పోషకాహారం తల్లి పిల్లలు తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన సమాజాన్ని నెలకొల్పవచ్చు అన్నారు.అలాగే కార్పొరేట్ శక్తులు విద్యను వ్యాపారం చేసి ఈరోజుల్లో అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లు పిల్లలను అంగన్వాడి సెంటర్లకు తీసుకెళ్లి వారికి పోషకాహారం,విద్య,ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ వారిని ఆరోగ్యకరమైన పిల్లలుగా తయారు చేస్తున్న వారి కృషి అమోఘమని అన్నారు.అనంతరం సెంటర్లో చిన్నారులకు అన్న ప్రసన్న అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.పోషక విలువలతో కూడిన పోషక హర ప్రదర్శన నిర్వహించి పిల్లలను ఆకట్టుకున్నారు. అలాగే పిల్లలు తల్లితండ్రులు సెంటర్లో పాల్గొన్న ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి,రజిత,ఆయా మీనా,పిల్లలు,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా విజిత్ కుమార్



జన్నారం, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ జూ నియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా విజిత్ కుమార్ ని యమితులయ్యారు. జన్నారం మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా విజిత్ కుమార్ ను ఉన్నతాధికారులు నియమించడంతో ఆయన గురువారం రోజున కళాశాలలో బాధ్యత లు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యా పక బృందం ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికిన అనంతరం ఆయనను శాలువ తో సత్కరించారు. విజిత్ కుమార్ గతంలో మంచి ర్యాలజిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణిత అధ్యాపకులుగా విధులు నిర్వర్తించి పదోన్నతిపై ఇక్కడకు బదిలీ అయ్యారు.

# కాంగ్రెస్ కుటిల రాజకీయాలకు హైకోర్టు తీర్పే చెంపపెట్టు!

## - కాళేశ్వరం తెలంగాణకు వరప్రదాయిని.. కేసీఆర్ ఆధునిక భగీరథుడు
## - పీసీ ఘోష్ నివేదికను హైకోర్టు కొట్టివేయడంపై బీఆర్ఎస్ శ్రేణుల హర్షాతిరేకాలు

దుండిగల్, ఏప్రిల్ 23 విజన్ ఆంధ్ర ప్రతినిధి: తెలంగాణ జీవనాడి కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాలు, కుటిల రాజకీయాలు మరోమారు బట్టబయలయ్యాయని బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ కృష్ణ, సంజీవ రెడ్డి ధ్వజమెత్తారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టివేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ, దుండిగల్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం భారీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. వారి



ప్రసంగంలోని ప్రధానాంశాలు ఇవే:

**అపర భగీరథుడు కేసీఆర్**

నాడు తపోశక్తితో గంగమ్మను భువికి తెచ్చింది భగీరథుడైతే, నేడు తన దార్శనికతతో గోదావరి జలాలను తెలంగాణ బీళ్లకు మళ్లించిన అపర భగీరథుడు కేసీఆర్ అని కొనియాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణను సస్యశ్యామలం చేయడమే కాకుండా, రాష్ట్రాన్ని దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.

**కుట్రలు సాగవు.. న్యాయమే గెలిచింది**

"అధికారమే లక్ష్యంగా కాళేశ్వరాన్ని 'కూలేశ్వరం' అని విమర్శిస్తూ, పీసీ ఘోష్ కమిటీ పేరుతో కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడిన కాంగ్రెస్‌కు హైకోర్టు తీర్పు ఒక గుణపాఠం. ప్రజలను, న్యాయస్థానాలను తప్పుదోవ పట్టించాలనే ప్రభుత్వ ప్రయత్నం విఫలమైంది అని" బీఆర్ఎస్ నాయకులు అన్నారు

**ప్రజా పాలనపై దృష్టి పెట్టండి**

ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం పగ ప్రతీకార రాజకీయాలను పక్కన పెట్టి, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై మరియు ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలని వారు హితవు పలికారు. కేసీఆర్ నిర్మించిన అద్భుత కట్టడాలపై బురద చల్లడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, తాజా మాజీ కౌన్సిలర్ సాయి యాదవ్, మురళి, అశోక్, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో నాయకులు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.



## చౌటకూర్ మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయకుడు శ్రీ సుభాష్ ఆత్మీయత మరోసారి ప్రతిఫలించింది.

చౌటకూర్ ఏప్రిల్ 23( విజన్ ఆంధ్ర) :-గత పదేళ్లుగా ప్రతి విద్యాసంవత్సర చివరి పని దినాన, చౌటకూర్, పుల్కల్ మండలాల ఉపాధ్యాయులను ఒకచోట చేర్చి ఆత్మీయ భోజనం ఏర్పాటు చేస్తూ చిన్న పండుగ సౌరభాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయుల నిత్య పని ఒత్తిడి నుంచి విరామం తీసుకుని, స్నేహబంధాలు బలోపేతం చేసుకోవడానికే మార్గం. అనుభవాలు పంచుకునే అవకాశం కల్పిస్తూ ఆత్మీయతను పెంచుతోంది.

శ్రీ సుభాష్ ఈ చక్కని ఆలోచన ఉపాధ్యాయ వర్గంలో ప్రత్యేక గుర్తింపు పొందింది. సహచరులు కలిసి ఆనందించిన ఈ సమావేశం అభినందనీయం. భవిష్యత్తులో కూడా ఇలాంటివి కొనసాగాలని అందరూ ఆశిస్తున్నారు.

## సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలి

### – ఎంఈఓ.పి. వెంకటేశ్వర్లు

మునగాల ఏప్రిల్23 (విజన్ ఆంధ్ర) మండలంలోని విద్యార్థులు సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ వెంకటేశ్వర్లు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో సంక్షేమ వారోత్సవాల భాగంగా గురువారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం నందు హాస్టల్ వార్డెన్ నీలమ్మ ఆధ్వర్యంలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడాతూ. ప్రభుత్వం అందిస్తున్న వసతి, ఆహారం, విద్యా సదుపాయాలను పూర్తి స్థాయిలో ఉపయోగించుకుంటే విద్యార్థులు మంచి భవిష్యత్తు సాధించగలరని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించాలని, వసతి గృహాల్లో ఉన్న సౌకర్యాలను వినియోగించుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. అధికారులు కూడా వసతి గృహాల నిర్వహణలో నాణ్యత పాటించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం తల్లిదండ్రులకు విద్యార్థులచే పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల బృందం, హాస్టల్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# వీధి వ్యాపారుల పొట్ట కొట్టకండి

**- జోనల్ కమిషనర్‌కు సిపిఐ విన్నపం**

**-ప్రత్యామ్నాయం చూపకుండా తొలగిస్తే ఆ కుటుంబాలు రోడ్డున పడతాయి**

**-కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత**

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర): 99 రోజుల పాలన ప్రణాళికలో భాగంగా ఫుట్‌పాత్‌లు, రోడ్ల పక్కన వ్యాపారం చేసుకునే పేదలపై వేటు వేయడం సరికాదని, వారి జీవనోపాధిని దెబ్బతీయవద్దని సిపిఐ నాయకులు అధికారులను కోరారు. గురువారం కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ని సిపిఐ బృందం కలిసి, వీధి వ్యాపారుల సమస్యలపై వినతి పత్రం సమర్పించింది.

30 ఏళ్లుగా ఇదే మా జీవనాధారం..

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ, రంగారెడ్డి నగర్, గాంధీనగర్ ప్రాంతాల్లో గత 30 ఏళ్లుగా వందలాది కుటుంబాలు వీధి వ్యాపారాలే నమ్ముకుని జీవిస్తున్నాయని పేర్కొన్నారు.

గుర్తింపు కార్డులు: వీరంతా ప్రభుత్వం జారీ చేసిన అధికారిక వీధి వ్యాపారి గుర్తింపు కార్డులు కలిగి ఉన్నారని గుర్తు చేశారు.

ట్రాఫిక్‌కు ఆటంకం లేదు: ప్రధాన రహదారికి దాదాపు 10 ఫీట్ల



అయితే, వారికి తగిన ప్రత్యామ్నాయ మార్గం చూపిన తర్వాతే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్:

వినతి పత్రం స్వీకరించిన జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ సానుకూలంగా స్పందించారు. "పేద వ్యాపారులను ఇబ్బంది పెట్టడం మా ఉద్దేశం కాదు. స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి, పరిస్థితిని సమీక్షించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, వీధి వ్యాపారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు జావిద్, యాదగిరి, మరియు వ్యాపారులు చాంద్, ఖాన్, మహేష్, శ్రీపతి, జుబేర్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ చౌడాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

గజ్వేల్ నియోజకవర్గం, 23 ఏప్రిల్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా దుద్దేడ గ్రామంలో గోపికృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ చౌడాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. గురువారం రోజు ఆలయంలో అమ్మవారి కల్యాణ మహోత్సవం నిర్వహించి అమ్మవారికి భక్తులు అమ్మవారికి వడిబియ్యం బోనాలు సమర్పించారు, యాదవ సంఘం ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రీ చౌడాలమ్మ తల్లి అనుగ్రహంతో అందరూ బాగుండాలని కోరుకుంటూ, శ్రీ చౌడాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు



ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల రాజు, కుల పెద్ద గొల్ల జక్కుల కొమురయ్య, యాదవ సంఘం నాయకులు భక్తులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో వార్డు అభివృద్ధే లక్ష్యం

**- సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి దశలవారీగా పరిష్కారం**

**- బీజేపీ కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్**

గజ్వేల్, 23 ఏప్రిల్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడం కోసం కృషి చేస్తానని బీజేపీ కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్‌అన్నారు. గురువారం ప్రజ్ఞాపూర్ లోని బిజెపి కార్యాలయంలో నాలుగో వార్డు కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇంటింటికి తిరిగినప్పుడు వార్డు ప్రజలు అనేక రకాల సమస్యలు విన్నవించారని, సమస్యలను రిజిస్టర్ లో రికార్డు చేసుకుని దశలవారీగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. నాలుగో వార్డులో ఏమైనా సమస్యలు ఉంటే స్వయంగా తన దృష్టికి తీసుకురావాలని వార్డు ప్రజలను



కోరారు. అంతేకాకుండా ప్రజ్ఞాపూర్ లోని బిజెపి కార్యాలయంలో ఒక రికార్డు పుస్తకం పెట్టామని అందులో రాసివెళితే సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం చేస్తానని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ బీజేపీ నాయకులు మాజీ కౌన్సిలర్ రొట్టెల రామ్ దాసు, శ్రీరామ్ కృష్ణ, సల్ల శ్రీనివాస్, కదుల్ల ఎల్లేశం, ఎల్ల మధు, తలారి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## స్వంత నిధులతో పనులు చేపించిన చింతల లోకేశ్వర్

బెల్లంపల్లి ఏప్రిల్ 23 విజన్ఆంధ్ర : ఏళ్లుగా మట్టి కుప్పలతో పూర్తిగా కప్పుకుపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న రోడ్డుకు ఎట్టకేలకు 15వ వార్డ్ కౌన్సిలర్ చింతల వసంత ఆదేశాల మేరకు, ఆమె తనయుడు చింతల లోకేశ్వర్ స్వంత నిధులతో ముందుకు వచ్చి రోడ్డును శుభ్రపరిచే పనులు చేపట్టారు. ఈ రోడ్డుపై నడవడమే కాకుండా వాహనాల రాకపోకలు కూడా చాలా కాలంగా కష్టసాధ్యంగా మారాయి. ముఖ్యంగా వర్షాకాలంలో మట్టి, చెత్త పేరుకుపోయి పరిస్థితి మరింత దారుణంగా ఉండేది. పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదు. ఈ నేపథ్యంలో లోకేశ్వర్ స్వచ్ఛందంగా స్పందించి పనులు చేపట్టడం స్థానికుల్లో చర్చనీయాంశమైంది. ప్రస్తుతం రోడ్డును శుభ్రపరచడంతో రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ, సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో ఇలాంటి ప్రాథమిక సమస్యల పరిష్కారంలో అధికారులు ముందుకు రావాలని కోరుతున్నారు.

# భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి

## - కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి, ఏప్రిల్ 23 విజన్ ఆంధ్ర వివిధ భూ సమస్యలపై ప్రజలు సమర్పించిన భూభారతి దరఖాస్తులను పకడ్బందీగా, వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు.

గురువారం బెల్లంపల్లి మండల కేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన, సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలపై వచ్చిన అర్జీలను సంబంధిత రికార్డులతో సమగ్రంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

తదనంతరం కన్నెపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన, తహసిల్దార్ రామచందర్, ఎంపీడీవో శ్రీనివాస్ లతో కలిసి రిజిస్ట్రేషన్ రికార్డులను పరిశీలించి అధికారులకు పలు మార్గదర్శకాలు ఇచ్చారు.

అలాగే మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్, ప్రహరీ గోడ, భోజనశాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పాఠశాలలో మూత్రశాల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. విద్యారంగ అభివృద్ధి పనులు ఆలస్యం కాకుండా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

అనంతరం నెన్నెల, తాండూర్ మండల తహసిల్దార్ కార్యాలయాలను సందర్శించి తహసిల్దార్లు శ్రీనివాస్, జ్యోత్స్న లతో భూభారతి దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా, సమన్వయంతో దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

వివిధ పనుల కోసం కార్యాలయాలకు వచ్చిన ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడిన కలెక్టర్, వారి సమస్యలను తెలుసుకుని వేగంగా పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొ



# లక్ష్యసాధనకు పట్టుదల, క్రమశిక్షణ అవసరం

## - ఈనెల 26 వరకు సంక్షేమ వారోత్సవాలు
## - ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక సభలలో కలెక్టర్ రాహుల్ శర్మ

కాటారం, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర) : విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదల, క్రమశిక్షణతో చదివితే, ఏ లక్ష్యాన్నైనా సాధించగలరని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం మేడిపల్లి గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన – – ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 20 నుండి 26 వ తేదీ వరకు నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల్లో నాల్గవ రోజు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ప్రగతి నివేదికల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.

కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సంక్షేమ



వారోత్సవాల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ విద్యాలయాలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వారికి అవసరమైన ప్రోత్సాహం అందించాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు విద్యతో పాటు ఆటల్లోను రాణించాలని సూచించారు.

# టిప్పర్ డ్రైవర్ల పై దాడి కేసులో నలుగురు అరెస్టు

## రెండు ఆటోలు స్వాధీనం...

బోధన్, ఏప్రిల్23 (విజన్ ఆంధ్ర) : ఇసుక టిప్పర్లను అడ్డగించి, డ్రైవర్లను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు వసూలు చేయడానికి ప్రయత్నించిన నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రెండు ఆటోలు స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బోధన్ పట్టణ పరిధిలోని బాబా గార్డెన్ సమీపంలో ఇసుక టిప్పర్లను అడ్డగించి, డ్రైవర్లను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు వసూలు చేయడానికి ప్రయత్నించిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందన్నారు. వారి వద్ద నుండి నేరానికి ఉపయోగించిన రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులు వసీం ఖురేషీ, సయ్యద్ ఓవేస్, షేక్ అర్బజ్, షేక్ అల్మాస్ అనే నలుగురు వ్యక్తులు

?ఈ నెల 22నసాయంత్రం సుమారు 04:30 గంటల సమయంలో రెండు ఆటోలలో బాబా గార్డెన్ వద్ద బైపాస్ రోడ్డు నుండి వస్తున్న ఇసుక టిప్పర్ ను వెంబడించి అడ్డగించారు. డ్రైవర్ డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించడంతో నిందితులు రాళ్లతో టిప్పర్ అద్దాలను పగులగొట్టి,



డ్రైవర్‌ను కొట్టి గాయపరిచారు. ?అదే సమయంలో వెనుక నుండి వచ్చిన మరో టిప్పర్ డ్రైవర్ ఈ దాడిని తన ఫోన్‌లో వీడియో తీస్తుండగా, నిందితులు అతనిపై కూడా దాడి చేసి, ఫోన్‌ను లాక్కొని పగులగొట్టారు.

?బాధితులు గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుండి రెండు ఆటోలను స్వాధీనం చేసుకుని, రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు.

?శాంతిభద్రతలకు విఘాతం కలిగించి, చట్టవిరుద్ధమైన వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# పిసి ఘోష్ నివేదికపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీ కుట్రలకు చెంపపెట్టు

## - ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి
## - హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 23 : పీసీ ఘోష్ నివేదికపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీ కుట్రలకు చెంపపెట్టు అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం రోజున హుస్నాబాద్ పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజకీయ అవసరాల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు.

ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన స్టే బీఆర్ఎస్ పార్టీ నిజాయితీకి నిదర్శనమని,రాజకీయ కక్షసాధింపు కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేస్తు రైతులను కాంగ్రెస్ పార్టీ ఆగం చేసిందన్నారు. ఇప్పటికైనా రాజకీయ కుట్రలు పక్కన పెట్టి రైతన్నల కోసం పని చేస్తు సాగునీటిని విడుదల చేయాలని కోరారు.

రెండున్నరేళ్లుగా కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టును పడావు పెట్టిన రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ముక్కు నేలకు రాసి, రాష్ట్రంలోని అన్నదాతలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

అది పీసీ ఘోష్ కమిషన్ కాదని, ముమ్మాటికీ పీసీసీ నివేదికని బీఆర్ఎస్



పార్టీ ముందు నుంచి చెబుతున్న మాట ఇవ్వాళ అక్షరాలా నిజమని తేలిపోయిందన్నారు. భారత రాజ్యాంగానికి, చట్టాలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా దేశంలోని గౌరవ న్యాయస్థానాలు చూస్తూ ఊరుకోవని ఈ తీర్పుతో మరోసారి రుజువైందని, ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేయడంతో రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ కుట్రలకు బ్రేక్ పడినట్లయిందన్నారు. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే మేడిగడ్డ బ్యారేజీలో స్వల్పంగా దెబ్బతిన్న రెండు పిల్లర్లను రిపేర్ చేసి, రాష్ట్రంలోని లక్షలాది మంది రైతుల సాగునీటి కష్టాలు తీర్చాలన్నారు. గోదావరి జలాలను పక్క రాష్ట్రానికి దోచిపెట్టి, తెలంగాణలో వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టే కుతంత్రాలను ఇంకా కొనసాగించాలని చూస్తే రేవంత్ సర్కారును రైతులు ఉరికించి కొట్టే రోజులు తప్పవని హెచ్చరించారు. ప్రాజెక్టుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ, రైతుల పొలాలకు నీరు అందకుండా చేస్తున్న ప్రభుత్వ వైఖరిని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది , రైతుల పక్షాన పోరాటం చేస్తూనే ఉంటుంది అని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

**ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ డిపో ముందు ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ సంఘీభావం ప్రకటించారు. బిఆర్ఎస్ పార్టీ తరఫున తమ మద్దతు కార్మికులకు ఎప్పుడు ఉంటుందన్నారు. అనంతరం మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలనే అడుగుతున్నారని వారి న్యాయమైన 32 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎండి అన్వర్ పాషా, సుద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున్ రెడ్డి, బుర్ర శ్రీనివాస్ గౌడ్, కవ్వ లక్ష్మారెడ్డి, బూర వెంకన్న, కన్నోజు రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.